



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





విజయవాడ మధ్య నియోజకవర్గంలోని రైల్వే ఫంక్షన్ హాల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ దంపతులు.
–విజయవాడ, మే 13 (వార్తాప్రభ) :





సంపుటి : 23 | సంచిక : 65 | ది.14-5-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


# ఓటు వేసిన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్

- కొడంగల్‌లోని హైస్కూల్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్ రెడ్డి దంపతులు
- భార్య గీతా రెడ్డితో పాటు కూతురు నీమిషాతో కలిసి పోలింగ్ సెంటర్‌కు వెళ్లిన సీఎం
- అలాగే వేర్వేరు చోట్లలో ఓటు వేసిన పలువురు కాంగ్రెస్ నేతలు, మంత్రులు
- చింతమడకలో ఓటు వేసిన మాజీ సీఎం కేసీఆర్ దంపతులు






**హైదరాబాద్,మే 13 (వార్తాప్రభ) :** నాలుగో దశ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా తెలంగాణలో పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు కొడంగల్‌లోని హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో తమ ఓటు వేశారు. రేవంత్ తన భార్య గీతా రెడ్డితో పాటు కూతురు నీమిషాతో కలిసి పోలింగ్ సెంటర్‌కు వెళ్లి ఓటు వేశారు. అలాగే పలువురు కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా తమ హక్కు వినియోగించుకున్నారు. ఇలా ఓటు వేసిన వారిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరిలో కోమటిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నల్గొండలో ఓటు వేశారు. పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో వెళ్లి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో ఉత్తమ్, కల్లూరు మండలం నారాయణపూరంలో మంత్రి పొంగులేటి, ములుగు జిల్లా జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, మధిరలో భట్టి విక్రమార్క గొల్లగూడెంలో మంత్రి తుమ్మల తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**చింతమడకలో ఓటు వేసిన మాజీ సీఎం కేసీఆర్..** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చింతమడకలో ఓటు వేశారు. తన భార్య శోభతో కలిసి చింతమడక పోలింగ్ కేంద్రానికి వెళ్లి కేసీఆర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అటు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అలంపూర్‌లో ఓటు వేశారు. పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవీణ్ కుమార్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం జగన్ దంపతులు





**కడప జిల్లా,మే 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కడప జిల్లా భాకరాపురంలో ఆయన ఓటు వేశారు. సీఎం జగన్‌తో పాటు భార్య వైఎస్ భారతి, కుటుంబ సభ్యులు కూడా ఓటు వేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 5 సంవత్సరాల పాలన చూశారని, తన ప్రభుత్వంలో లబ్ది పొందారని భావిస్తే మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేసే పాలనకు ఓటు వేయాలంటూ ఆయన ఓటర్లను కోరారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. మరోవైపు ఏపీ వ్యాప్తంగా పలువురు కీలక రాజకీయ నేతలు ఉదయాన్నే ఓటు వేశారు.

# ఓటు వేసిన చంద్రబాబు దంపతులు

- ఉండవల్లి పోలింగ్ కేంద్రంలో భార్య భువనేశ్వరితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న చంద్రబాబు
- ఇదే పోలింగ్ సెంటర్‌లో ఓటు వేసిన నారా లోకేశ్, భార్య బ్రాహ్మణి
- ప్రజలంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని టీడీపీ అధినేత పిలుపు
- గుండాయిజం, రౌడీయిజంతో రెచ్చిపోతే సహించేదిలేదన్న చంద్రబాబు






**విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, భార్య భువనేశ్వరితో కలిసి ఉండవల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే ఆయన కుమారుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, భార్య బ్రాహ్మణి కూడా ఇదే పోలింగ్ సెంటర్‌లో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలంతా తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవిగా ఆయన పేర్కొన్నారు. ఇవాళ ఓటు వేస్తే రేపు ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దేవి ఈ ఎన్నికలే అని తెలిపారు. ఓటు వేసేందుకు ఉదయం నుంచే జనాలు బారులు తీరడం బాగుందని, వారు చూపిస్తున్న చొరవ మరువలేనిదని చెప్పారు. ఇంకా చంద్రబాబు మాట్లాడుతూ.. “ఓటు మీ జీవితాన్ని మారుస్తుంది. భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుంది. విదేశాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోని తెలుగు వారు కూడా ఓటు వేసేందుకు స్వస్థలానికి రావడం బాగుంది. అన్నమయ్య, పల్నాడు జిల్లాల్లో దాడులను ఖండిస్తున్నా. ఈ దాడులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగింది. గుండాయిజం, రౌడీయిజంతో రెచ్చిపోతే సహించేదిలేదు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, ఈసీ బాధ్యత తీసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే మా కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు” అని చంద్రబాబు హెచ్చరించారు.

**ఓటు వేసిన నారా లోకేశ్ దంపతులు..**

తెలుగు రాష్ట్రాల్లో ఓటింగ్ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో బూలింగ్ బూత్‌లకు తరలివెళ్తున్నారు. ఇక ప్రముఖులు సైతం ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఆయన భార్య నారా బ్రాహ్మణి మంగళిగిరి నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉండవల్లి గ్రామ పంచాయతీ రోడ్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఓటు వేశారు. కాగా ఏపీలో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఎక్స్ వేదికగా నారా లోకేశ్ స్పందించారు. ప్రజలే ప్రజాస్వామ్యం బలం, బలగం అని వ్యాఖ్యానించారు. “మార్పు కావాలని కోరుకోవడం కాదు మార్పు మనతో మొదలుకావాలి. మీ ఓటుతోనే భవిష్యత్తు ముడిపడి ఉంది. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నాను” అంటూ ఓటర్లకు తన సందేశాన్ని ఇచ్చారు. కాగా మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు దంపతులు కూడా ఓటు వేశారు. మరోవైపు ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దంపతులు కూడా ఉదయాన్నే ఓటు వేశారు. ఉదయాన్నే ఓటు వేసిన వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు ఉన్నారు.

# ఏపీలో పోలింగ్ 80 శాతం దాటవచ్చు


- ఏపీలో ఇవాళ సార్వత్రిక ఎన్నికల పోలింగ్.
- అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగే అవకాశం
- ఇంకా లైన్లో భారీగా ఓటర్లు
- రాష్ట్రంలో పోలింగ్ శాతం పెరిగిందన్న ఏపీ సీఈవో
- సాయంత్రం 8 గంటల సమయానికి 75 శాతం నమోదైందని వెల్లడి
- మరిన్ని అంశాలు పరిశీలించి తుది పోలింగ్ వివరాలు ప్రకటిస్తామన్న మీనా
- రీపోలింగ్ ఫిర్యాదులేవీ రాలేదని స్పష్టీకరణ
- ఫిర్యాదులపై రేపు నిర్ణయం తీసుకుంటామని వెల్లడి



**అమరావతి,మే 13 (వార్తాప్రభ) :** ఏపీలో ఇవాళ జరిగిన సార్వత్రిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో ఈ రోజు ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారని వెల్లడించారు. ఈసారి ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగిందని, ఓటర్లు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓటేశారని మీనా వెల్లడించారు. గుర్తింపు కార్డు లేకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారి సంఖ్య ఈసారి తక్కువేనని అన్నారు. సాయంత్రం 8 గంటల వరకు 75 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. మరిన్ని అంశాలు పరిశీలించిన తర్వాత తుది పోలింగ్ వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఒకవేళ క్యూలైన్లో 300 మంది వరకు ఉంటే రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పోలింగ్ సమయంలో పలుచోట్ల ఈవీఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయని తెలిపారు. 275 బ్యాలెటింగ్ యూనిట్లకు సంబంధించి సమస్యలు వచ్చాయని అన్నారు. 217 కంట్రోల్ యూనిట్లు, 600 వీవీ ప్యాట్లకు సంబంధించి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ముఖేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. ముందుజాగ్రత్తగా పోలింగ్ కేంద్రాల వద్ద 20 వేల యంత్రాలను అధికంగా అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇక, అనంతపురం, పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో హింసాత్మక సంఘటనలు జరిగే అవకాశం ఉందని ముందే సమాచారం ఉందని మీనా తెలిపారు. అలాంటి చోట్ల తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పల్నాడు జిల్లాలో 12 ఘటనలపై సమాచారం అందిందని అన్నారు. మాచర్ల, తెనాలి ఘటనలపై పోలీసులు చర్యలు తీసుకున్నారని స్పష్టం చేశారు. మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయని, ఇంజినీర్లు యంత్రాలు పరిశీలించి డేటా భద్రంగా ఉందని చెప్పారని వివరించారు. మాచర్లలో 8 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ యంత్రాలు మార్చి మళ్లీ పోలింగ్ నిర్వహించామని ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. కోడూరులో రెండు చోట్ల, దర్శిలో రెండు చోట్ల ఈవీఎంలు దెబ్బతిన్నాయని వివరించారు. రీపోలింగ్ కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. ఇవాళ పోలింగ్ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై రేపు ఎన్నికల పర్యవేక్షకులు, ఆర్వోలు... అన్ని పార్టీల అభ్యర్థులతో సమావేశమై చర్చిస్తారని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. పల్నాడు జిల్లా తంగెడలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, అక్కడ దాడికి ఉపయోగించింది పెట్రోల్ బాంబు అని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఉద్దేశపూర్వకంగా పోలింగ్ జాప్యం జరగడానికి అవకాశం లేదని, తాము ప్రతి అంశాన్ని మానిటరింగ్ చేస్తామని, ఒకవేళ పోలింగ్ ఆలస్యం కావడానికి సాంకేతిక అంశాలు కానీ, మరేదైనా ఇతర కారణం ఉండొచ్చని మీనా అభిప్రాయపడ్డారు.

# ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధిస్తుంది: పవన్ కల్యాణ్

**విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :** జనసేనాని పవన్ కల్యాణ్ ఇవాళ మంగళగిరిలో సతీసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన వారణాసి పయనమయ్యారు. రేపు ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానానికి నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎన్డీయే భాగస్వామి పవన్ కల్యాణ్ కు కూడా ఆహ్వానం అందింది. మోదీ ఆహ్వానం నేపథ్యంలో, పవన్ కల్యాణ్, తన భార్య అన్నా లెజినోవాతో కలిసి వారణాసి చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో ఆయనను జాతీయ మీడియా పలకరించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధిస్తుందని అన్నారు. తాము ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. తమకు మంచి మెజారిటీ వస్తుందని భావిస్తున్నామని తెలిపారు. ఇక, ప్రధాని నరేంద్ర మోదీ నామినేషన్ కార్యక్రమానికి రావడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీకి తన మద్దతు అందించి, శుభాకాంక్షలు తెలుపుతానని, ఆయన మూడోసారి ప్రధాని అవుతారని వ్యాఖ్యానించారు. వారణాసి వచ్చిన సందర్భంగా పవన్ మెడలో కాషాయ కండువాతో కనిపించారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ ఈ సాయంత్రం వారణాసిలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు.




# కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గాంధీ..




**కూకట్ పల్లి,మే 13 (వార్తాప్రభ) :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో కార్పొరేటర్ రోజాదేవి రంగరావు మరియు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, వారి సతీమణి శ్యామలదేవి,కొడుకు పృథ్వి గాంధీ, కోడలు భార్గవి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు..ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించాలి.కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నాను అని,రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారు.ప్రజాస్వామ్యం బలపడలంటే అందురు ఓటింగ్ లో పాల్గొనాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం భారత్ దేశం అని, ప్రజలు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకువాలి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, నాయి నేనీ చంద్రకాంత్ రావు,పురేందర్ రెడ్డి,కార్తిక్ రావు,రాంచందర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో 72.72% పోలింగ్..

**నందిగామ,మే 13 (వార్తాప్రభ) :** మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు, ముఖ్యంగా యువత మహిళలు తెల్లవారుజాము 5 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద పోటెత్తారు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ 83 ఎస్సీ నియోజకవర్గంలోని నందిగామ కంచికచర్ల వీరులపాడు చందర్లపాడు మండలాల్లో పోలింగ్ ముగిసే సమయానికి72.72. పోలింగ్ అయిందని ఆర్డీవో రవీందర్రావు తెలిపారు, ఇంకా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు మొత్తంగా 72.72 పోలింగ్ జరిగే పరిస్థితులు ఉన్నాయని అధికారులు భావించుతున్నారు, కాగా పని కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ మందకోడిగా సాగింది, పలుచోట్ల పోలింగ్ కేంద్రాలను వసతులు లేని ఇరుకు గదులు వెలుతురు లేని గదుల్లో నిర్వహించడం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, కాగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో పలుచోట్ల అధికార ప్రతిపక్ష పార్టీల నడుమ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంబంధిత అధికారుల జోక్యంతో పరిస్థితుల నడుమ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది,

# ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టరు దంపతులు



**కాకినాడ,మే 13 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటుహక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..సోమవారం కాకినాడ పట్టణ నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాల శ్రీనగర్ 23వ పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు జె.నివాస్ దంపతులు..

# ఓటు హక్కు వినియోగించుకున్న వంగా గీత విశ్వనాథ్



**పిఠాపురం,మే 13 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పిఠాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం పిఠాపురంలో ఆర్ ఆర్ బి హెచ్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# విజయ పతాకం ఎగుర వేస్తాం: చలమలశెట్టి సునీల్



**కాకినాడ రూరల్,మే 13 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గంగరాజు నగర్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని , సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు తమ విజయానికి సోపానాలని, కాకినాడ జిల్లాలో విజయ పతాకం ఎగుర వేయనున్నట్లు సునీల్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికల సందర్భంగా ప్రచార కార్యక్రమంలో తన వెన్నంటి ఉండి సహాయం సహకారాలు అందించిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గంపేటలో పోలింగ్ సరళి విశ్లేషించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మే 13 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన తర్వాత సాయంత్రం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమావేశమై నియోజకవర్గంలోని పోలింగ్ సరళి విశ్లేషించారు. పోలింగ్ శాతం ఎంత మేరకు అయిందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో జగ్గంపేట ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఓటర్లు బ్రహ్మరథం పట్టారని తిరుగులేని మెజార్టీతో జగ్గంపేట నియోజకవర్గంలో 4వ సారి ఎమ్మెల్యేగా తన తండ్రి నెహ్రూ విజయం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,మారిశెట్టి భద్రం,జీను మణిబాబు,సత్తి సదాశివరెడ్డి,దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు,పాండ్రంగి రాంబాబు, వేముల కొండ జోగారావు, పిల్లా మహేష్, తోలేటి సూర్యనారాయణ, అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీలో పోలింగ్ ట్రెండ్ పై సజ్జల స్పందన

**విజయవాడ, మే 13 (వార్తాప్రభ) :** ఏపీలో ఇవాళ జరిగిన పోలింగ్ కు ప్రజల నుంచి భారీ స్పందన లభించడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. టీడీపీ నేతలు పోలింగ్ సరళిపై సంతోషం వ్యక్తం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ అంశంపై మాట్లాడారు. ప్రజలు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెల్లువెత్తారని, గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడూ లేదని తెలిపారు. సీఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితమే, ఇవాళ ప్రభుత్వ సానుకూల ఓటు ఉప్పెనలా పోటెత్తిందని అభివర్ణించారు. ఓటింగ్ పై ప్రజలు ముందుగానే నిర్ణయించుకున్నారని, ఇంకా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లలో ఉన్నారని సజ్జల వివరించారు. టీడీపీ నేతలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చేసిన ప్రచారాన్ని ప్రజలెవ్వరూ నమ్మలేదని అన్నారు. పేద ప్రజల అభివృద్ధే తమ అజెండా అని, పేదల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని స్పష్టం చేశారు.

# గణపవరం లో పోలింగ్ కేంద్రం వద్ద ఘర్షణ

- ఘర్షణ పడిన వైసీపీ, టీడీపీ నాయకులు
- వైసీపీ నాయకుడు వెంకటేశ్వరరావు తలకు గాయం





**మైలవరం,మే 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల పరిధిలోని గణపవరం గ్రామం లో పోలింగ్ కేంద్రం వద్ద వైసీపీ, టీడీపీ నాయకులు ఘరణ పడ్డారు.వైసీపీ ఏజెంట్ లు వృద్దులును తీసుకువచ్చి వారే ఓటు వేపిస్తున్నారని టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాటకు దారి తీసింది.ఈ తోపులాటలో వైసీపీ గ్రామ నాయకుడు వెంకటేశ్వరరావు తలకు గాయమయ్యింది.పోలీసులు రంగప్రవేశంచేసి ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# 20% కూడా దాటని హైదరాబాద్ సికింద్రాబాద్ ఓటింగ్

- 25% దాటని మల్కాజిగిరి ఓటింగ్
- నిజాయతీపరులు ఇంట్లో పడుకుంటే... దొంగలు రాజ్యమేలుతారు
- ఓటు వేయనివారు ఇప్పటికైనా ఇల్లు కదలండి... ఓటు వేయండి
- మీరు వేస్తే వేయని వారితో వేయించండి
- ఆధార్ తో ఓటర్ కార్డు అనుసంధానం చేయాలి
- గోగులపాటి కృష్ణమోహన్ విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్,మే 13 (వార్తాప్రభ) :** ప్రభుత్వంతో పాటు ఎన్నో స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియాలు ఓటు వేయడం పై ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఓటింగ్ శాతం పెరగకపోవడం పట్ల నా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ఓటు హక్కు ఎంతో ప్రధానమైనదని, అలాంటి ఓటు హక్కు వినియోగించుకోవడంలో ప్రజలు ఎందుకు వైఫల్యం చెందుతున్నారో ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఓటర్ల విషయంలో తగిన చర్యలు నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోనట్లైతే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే పునరావృతం అవుతాయని ఆయన తెలిపారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎన్నికలు నిర్వహిస్తుంటే ఓటింగ్ శాతం 60 నుండి 70% కూడా దాటకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఓటు శాతం తగ్గడానికి రెండు ప్రధాన కారణాలని, అవి ఒకటి తెలంగాణ,ఆంధ్రతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస ప్రజలకు రెండు చోట్ల ఓటు హక్కు ఉండటం వలనే ఎన్నికలకు వారి స్వస్థలాలకు వెళ్తున్నారని, అందువల్ల వాస్తవ ఓటుకు, రికార్డు ఓటుకు తేడా వుంటుందని కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఇక మరో కారణం ఓటు వేయడం పట్ల నిరాసక్తత, సోమరితనం, క్యూ లైన్లలో గంటలకొద్దీ నిలుచోవాలంటే బద్ధకం లాంటివి కారణాలని ఆయన అన్నారు. భవిష్యత్తు లో ఓటర్ ఓటింగ్ శాతం పెరగాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన చర్యలు చేపట్టాలని అవి ఒకటి ఓటర్ కార్డు తో ఆధార్ కార్డు, రేషన్ కార్డు లింక్ చేయాలని, రెండవది వరుసగా రెండు ఎన్నికలలో ఓటు వేయని వారిని గుర్తించి వారిని ఓటర్ లిస్ట్ నుండి తొలగించి వారికి ఎక్కడైతే ఓటు వేయరో అక్కడ రేషన్ కార్డు, పించన్, ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని, అప్పుడే నిజమైన ఓటర్ల సంఖ్య తెలుస్తుందని, అలాగే ప్రభుత్వానికి వ్యయం కూడా తగ్గుతుందని గోగులపాటి కృష్ణమోహన్ ప్రభుత్వానికి సూచించారు. ప్రజలు కూడా అత్యాశకు పోకుండా ఏదైనా ఒకచోటే ఓటర్, ఆధార్ కార్డు లు నమోదు చేసుకొని ప్రభుత్వాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్




**కృత్తివెన్ను,మే 13 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను : మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. మండలంలో గల మెత్తం 46 పోలింగ్ బూత్ లలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగిందని మండల తాసిల్దార్ సుందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో గల నిడమర్రు పంచాయతీకి సంబంధించి రెండు వారాల క్రితం "మేము ఓట్లు వేయం"అనే వివాదం తలెత్తిన 208 పోలింగ్ బూత్ విషయాన్ని స్వయానా కలెక్టర్ ఆ ప్రదేశాన్ని పర్యటించి అక్కడి ఓటర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ వారి రాకతో, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 208 పోలింగ్ బూత్ లో ఈసారి రికార్డు స్థాయిలో 92.8% ఓటింగ్ నమోదు అవ్వడం చాలా గొప్ప విషయమని మండలంలోని ఉన్నతాధికారులు, ఓటర్లు కలెక్టర్ యొక్క కృషిని కొనియాడారు. మండలంలో మొత్తం 37,950 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం ఏడున్నర గంటలకు 30488 ఓటర్లు 80.34% ఓట్లతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారనీ, 7462 ఓట్ల వివరాలు ఇంకా తెలియ రావలసి ఉందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో కృత్తివెన్ను మండలం ఓటింగ్ లో ద్వితీయ స్థానంలో నిలిచిందనీ, మొత్తం ఓటింగ్ పూర్తయ్యేసరికి 83% ఓటింగ్ పోలయ్యే అవకాశాలు ఉన్నాయని మండల తాసిల్దార్ తెలిపారు. మండలంలో చినపండ్రాక ఉర్దూ పాఠశాల బూత్ 202 లో అత్యల్పంగా73% ఓటింగ్ పోల్ అయింది. వృద్ధులకు, వికలాంగులకు, రోగులకు స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసి, మజ్జిగ పంపిణీ, త్రాగునీరు తదితర వసతులు కల్పించడం జరిగింది. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ముంబైలో ఈదురుగాలులతో భారీ వర్షం... కూలిన 100 అడుగుల హోర్డింగ్

- మధ్యాహ్నం 3 గంటల సమయంలో మేఘావృతమై... మెరుపులు, ఉరుములతో భారీ వర్షం
- ముంబై, చుట్టుపక్కల ప్రాంతాలకు ఉక్కపోత నుంచి ఉపశమనం
- ఘట్‌కోపర్‌లోని చెద్దా నగర్ జంక్షన్‌లో కూలిన భారీ బిల్ బోర్డు
- మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురువవచ్చునని వాతావరణ విభాగం హెచ్చరిక



**విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :** ముంబైని ఈ సీజన్‌లో వర్షం పలకరించింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై చీకటిగా మారింది. ఉరుములు, మెరుపులతో... ఈదురుగాలులతో వర్షం కురిసింది. దీంతో ముంబై, ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉక్కపోత నుంచి ఉపశమనం లభించింది. వర్షం కారణంగా నగరంలో ట్రాఫిక్ జామ్ అయింది. ఘట్‌కోపర్, బాంద్రా కుర్లా, ధారావి ప్రాంతాల్లో బలమైన గాలులతో వర్షం కురిసింది. దేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాల్లో ముంబై ఒకటి. ఈదురుగాలులు, భారీ వర్షం నేపథ్యంలో ఇక్కడి నుంచి విమాన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. తర్వాత సాయంత్రం 5.03 గంటలకు రాకపోకలను పునరుద్ధరించారు. వర్షం కురిసిన సమయంలో 15 విమానాలను దారి మళ్లించారు. ఘట్‌కోపర్‌లోని చెద్దా నగర్ జంక్షన్‌లో 100 అడుగుల బిల్ బోర్డు కూలి సమీపంలోని పెట్రోల్ బంక్‌పై పడింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బిల్ బోర్డు కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, 67 మంది గాయపడ్డారని తెలుస్తోంది. థానే, పాల్ఘర్, ముంబైలలో ఉరుములు మె రుపులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురవవచ్చునని భారత వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. పాల్ఘర్, థానే జిల్లాల్లో రానున్న మూడు నాలుగు గంటల్లో... 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో గాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురువవచ్చునని తెలిపింది. భారీ గాలులు, వర్షాల కారణంగా ఆరే - అంధేరీ ఈస్ట్ మెట్రో స్టేషన్ల మధ్య రాకపోకలను నిలిపివేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# చంద్రబాబు పాలనలోనే యువత భవిష్యత్ పదిలమంటున్న యువతి



**మైలవరం,మే 13 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో మొట్టమొదటి సారిగా ఓటు హక్కు పొందిన యువత తమ భవిష్యత్ చంద్రబాబు పాలనలోనే పదిలమంటున్నారు.సోమవారం స్థానిక వి వి ఆర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కి వెళ్లి తొలిసారి ఓటు వేసిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తో కలిసి తమ ఆనందాన్ని పంచుకుం టున్న యువతి


# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు - ఎన్నికల పరిశీలన అధికారి నరేంద్ర సింగ్ భాలి



**నందిగామ,మే 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని నందిగామ ,జగ్గయ్యపేట, మైలవర, ఎన్నికల పరిశీలన అధికారి నరేంద్ర సింగ్ బాలి అన్నారు. సోమవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా నందిగామ జగ్గయ్యపేట మైలవరం నియోజకవర్గం పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పోలిక కేంద్రాలలో ఉన్న మౌలిక వసతులపై ఓటర్లు అడిగి వివరాలు తెలుసుకున్నారు ఎన్నికల విధుల్లో ఉన్న పీవో (po) ల నుండి ఓటింగ్ సరళని అడిగి తెలుసుకున్నారు నిర్ణీత సమయంలో గా ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలకు పాల్పడకూడదని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని సూచించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పిటిసి, ఎంపిపి దంపతులు



**విస్సన్నపేట,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పి యం వనజాక్షి రాజేష్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళా ఓటర్లు అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం శుభ పరిణామం అన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న బీసీ నేత "భేరి"




**పూడూరు,మే 13 (వార్తాప్రభ) :** వికారాబాద్ జిల్లా, పూడూరు దూరు మండలం, మిట్ట కంకల్ ప్రైమరీ స్కూల్లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో సహా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన దానికి నిదర్శనగా తన చూపుడు వేలు మీద ఉన్న సిరా చుక్కలు మీడియా కు చూపించారు. ఈ సందర్భంగా "భేరి" మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకొని, సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు. ఓటు గెలుపోటమి కాదు భవిష్యత్తు బాట అని అన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏం. విఠల్

**కూకట్ పల్లి,మే13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లోని సెయింట్ పాల్స్ హై స్కూల్ బూత్ నెంబర్ 586 లో ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏం.విఠల్,ఏక్ నాథ్ దున్గే.సోపన్ రావు,మద్దెల రాము,మల్లికార్జున్, సతీష్,శ్రీనివాస్, సంగ రెడ్డి,ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అతి పవిత్రమైన సాధనం,శక్తివంతమైన ఆయుధం ఓటు, తమ ఓటు హక్కును అందరూ తప్పకుండా వినియోగించవలసిందిగా కోరుతున్నాను అన్నారు.

## వికసించే భారత్ అని చెప్పే బిజెపి నేతలు.. దేశాన్ని విలపించే భారత్ గా మార్చారు-బండి రమేష్.

### రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ రావాలి-.సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి, మే 13 (వార్తాప్రభ):**సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు డివిజన్ లలో పోలింగ్ బూత్ లను సందర్శించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి. ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొని పలు పోలింగ్ బూత్ లను పరిశీలించి బూత్ స్థాయి నాయకులకు ఓటింగ్ శాతాన్ని పెంచడానికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరుడిగా మన బాధ్యత

### – బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్,శేరిలింగంపల్లి మండలం తన సొంత గ్రామమైన మియపూర్ మక్త మహబూబ్పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును కలిగిన వారు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ నగర్ లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్.



**కూకట్ పల్లి మే 13 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ లో శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో బూత్ నెంబర్ 585 586 587 లో అన్ని పార్టీల నాయకులు సోదర భావంతో భక్తిశ్రద్ధలతో,చెదురు మొదూరు ఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ముగిసింది. హనుమాన్ నగర్ లో భారతదేశంలోని ఒరిస్సా,అస్సాం, చతిస్గడ్,బీహార్, ఉత్తర ప్రదేశ్ లతో పాటు తెలుగు రాష్ట్రాల ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు వృత్తిరీత్యా వలస వచ్చి ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో ప్రజలు నివసిస్తుంటారు. ఇక్కడ స్థిరపడి ఇక్కడి ఓటర్లుగానే నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎలక్షన్ జరుగుతే జాతీయ నాయకులు ఇక్కడి ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి అభిమాన నాయకులకు అభివృద్ధి కోసం ఓటు వేసి కాలనీ అభివృద్ధికి వారి సంక్షేమానికి పాటుపడడం ఈ కాలనీవాసుల ప్రత్యేకత. ఉదయం నాలుగు గంటల నుంచి వీరి దినసరి మొదలవుతుంది. పనులు ముగించుకొని వచ్చిన తర్వాత సొంత పనులతో పాటు కాలనీ సంక్షేమం కోసం తోటి వారి మేలు కోసం ఒకే దాటిపై ఉంటూ రాజకీయాలలోనూ వీరికంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకున్నారు. ఏ పార్టీలలో తిరిగిన కాలనీ అభివృద్ధి కోసం ఒకే తాటిపై రాజకీయాలు చేసి వారికి నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవడం వీరి ప్రత్యేకత. నేడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపోటములపై ఇప్పటికే ఈ కాలనీలో ముమ్మరంగా చర్చోప చర్చలు జరగడం విశేషం. జాతీయ ఎన్నికల్లోను ఇక్కడి ప్రాంత ప్రజలకు మక్కువ ఎక్కువ. నేడు జరిగిన ఎన్నికల్లో ఈ కాలనీవాసులు స్వచ్ఛందంగా వయోవృద్ధులను వికలాంగులను ఎన్నికల బూతు వరకు తీసుకువచ్చి ఓట్లు వేసి పండుగ వాతావరణం లో జరుపుకున్నారు.

## ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### –వరంగల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్



**తొర్రూర్ మే 13(వార్తా ప్రభ)** ప్రజాస్వామ్యబద్ధంగాప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పీ హైస్కూల్ , అంబేద్కర్ నగర్ లోని పలు పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేస్తున్నారు అని,స్థానికునికే మద్దతుగా నిలిచి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వాదం అందించి నరేంద్ర మోడీకి కానుకగా అందిస్తున్నారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నలబై రెండేళ్ల తర్వాత మరోసారి వరంగల్ పార్లమెంట్ బీజేపీ గెలువబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుంచి వరంగల్ పార్లమెంట్ సీటు గెలిచి తీరాలని కసితో బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేశారు అని వారందరికీ రుణపడి ఉంటాను అని,కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటానని, అన్ని వేళలా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటానని తెలిపారు. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి కౌన్సిలర్ కొలుపుల శంకర్,తూర్పాటి పాండు, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,చలువాది సత్యనారాయణ, నడిగడ్డ సందీప్,శివసాయి, జగదీష్, రాజకుమార్, శ్రీనివాస్ చారి, మెండీస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం మందకొడిగా కొనసాగిందని,ఇప్పటికైనా ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని,ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ మే 13(వార్తా ప్రభ)** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధం అని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటలో ఓటు హక్కు అనేది కీలకమన్నారు. కావున ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి అయిన కడియం కావ్య గెలుపు తథ్యమని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందనే దృఢ సంకల్పంతో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కు అధికారంలోకి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కండి

- కార్పొరేటర్ హమీద్ పటేల్ వినతి



**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,యువ నాయకులు ఆదిల్ పటేల్ లింగంపల్లి డోయేన్స్ టౌన్షిప్ లోని విద్యాంజలి హై స్కూల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కూడా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని,ప్రజా సంక్షేమం లో,ప్రజా పరి రక్షణలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఓటు హక్కు అన్నిటికంటే బలమైనది అని కాబట్టి ప్రతి ఒక్కరూ కూడ మీ మీ పోలింగ్ బూతులకు చేరుకోని,ఓటు వెయ్యాలని కోరారు.

## ఎమ్మెల్యే గాంధీతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని ఎంఎన్ఆర్ స్కూల్ లోని పోలింగ్ కేంద్రంలో చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మరియు చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు..అనంతరం స్థానిక ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ తో కలిసి డివిజన్ లోని పలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామంలో రాజ్యాంగ కల్పించిన హక్కు ఓటు అని..ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు..

## ఓటుతోనే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ

- బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 13 : :(వార్తా ప్రభ ప్రతినిధి):**అగ్రవర్ణ ఆధిపత్యం పెట్టుబడిదారీ వ్యవస్థ మధ్య నలుగుతున్న ప్రజాస్వామ్యానికి ఓటు ద్వారానే పరిరక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి న్యాయవాది యెర్రా కామేష్ సూచన చేశారు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కొత్తగూడెం సింగరేణి స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో సోమవారం ఆయన కుటుంబ సమేతంగా విచ్చేసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజల కనీస సమస్యలు వాటి పరిష్కారం దిశగా తీసుకునే చర్యల గురించి ఏ ఒక్క రాజకీయ పార్టీ ప్రస్తావించకుండానే డబ్బు పంపకాలతో ఓటు రాజకీయాలు చేయాలనే చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- శాసనసభ్యులు గాంధీ




**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని సొసైటీ ఆఫీస్ లోని పోలింగ్ కేంద్రంలో కార్పొరేటర్ రోజాదేవి రంగరావు మరియు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,వారి సతీమణి శ్యామలదేవి,కొడుకు పృథ్వీ గాంధీ,కోడలు భార్గవి ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,నాయి నేనీ చంద్రకాంత్ రావు,కార్తిక్ రావు, రాంచందర్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ రాగం దంపతులు



**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 1 కాలనీ కమిటీ హాల్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితో పాటుగా రాగం సుజాత యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మిర్యాల రాఘవరావు దంపతులు




**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చందానగర్ లోని సరస్వతి విద్యా మందిరం స్కూలు లోని పోలింగ్ కేంద్రంలో మిరియాల రాఘవరావు మరియు వారి సతీమణి మిరియాల సుగుణ మరియు కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు..

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్పీ దంపతులు

**నారాయణపేట మే 13 (వార్తాప్రభ):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సతీమణి శశికిరణ్ కుటుంబ సమేతంగా నారాయణపేట జిల్లా కేంద్రం బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు

# ఎడిటోరియల్

## నాలుగో విడతలో బీజేపీ భవిత !

దేశంలో ఇప్పటిదాకా మూడు దశల పోలింగ్ ముగిసింది. నాలుగవ దశ మే 13న జరుగుతోంది. ఈ దశలో కేంద్రంలో ఎవరికి అధికారం దక్కుతుంది అన్నది సూచనాప్రాయంగా తేలిపోనుంది అని అంటున్నారు. నాలుగవ విడతలో 96 ఎంపీ సీట్లకు పోలింగ్ నిర్వహించనున్నారు.ఇక ఇప్పటిదాకా చూసుకుంటే కనుక మూడు విడతల్లో 280 సీట్లకు పోలింగ్ జరిగింది. నాలుగవ విడతను కలుపుకుటే 376 ఎంపీ సీట్లకు పోలింగ్ పూర్తి అయినట్లు అన్న మాట. దేశంలో మొత్తం 543 స్థానాలలో ఈ నంబర్ తీసుకుంటే సగానికి పైగా అని లెక్క తేలుతోంది. దాంతో ఈ మెజారిటీ సీట్లలో ఎవరికి ఎక్కువ ఊపు ఉంది, ఎవరికి ఎక్కువ నంబర్ తో సీట్లు దక్కనున్నాయి అన్నది ఒక విశ్లేషణ గా ఉంది.ఈసారి ఉత్తరాదిన బీజేపీకి ఊపు తగ్గిందని తాము ఎక్కువ సీట్లు గెలవబోతున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అదే టైం లో ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన స్థానాల్లో తమకు 200 వస్తాయని బీజేపీ చెబుతోంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్వయంగా మాట్లాడుతూ తమదే విజయం అని అంటున్నారు. మొత్తం సీట్లకు ఎన్నికలు పూర్తయితే బీజేపీకి 320 నుంచి 350 వరకు సీట్లు వస్తాయని కమలం పార్టీ భావిస్తోంది.అయితే బీజేపీ సొంతంగా 370 ఎంపీ సీట్లు అని పెట్టుకున్న లక్ష్యానికి ఈ నంబర్ దూరంగా ఉంది. మరో వైపు పదేళ్ల పాటు దేశాన్ని పాలించిన బీజేపీ పట్ల జనంలో వ్యతిరేకత ఉంటుందని అంటున్నారు. యాంటీ ఇంకెంబెన్సీ వల్ల 2019లో బీజేపీకి వచ్చిన 306 సీట్లకు గానూ ఇంకా పదో ఇరవయ్యో లేకపోతే మరింత ఎక్కువగానో కోత పడతాయని కాంగ్రెస్ అంతోంది.కానీ బీజేపీ ధీమా చూస్తే కనుక హ్యాట్రిక్ సక్సెస్ తమదేనని అంటోంది. ఈ ఎన్నికల్లో సొంతంగా బీజేపీకే 350 సీట్లు ఖాయమని లెక్కలు వేసుకుంటోంది. ఇండియా కూటమి పటిష్టమైన ప్రచారాన్ని చేయలేకపోతోంది అన్నది కమలనాధులకు ఉన్న ఆలోచన. కేవలం రాహుల్ గాంధీనే నమ్ముకుని ఆ కూటమి ఉందని భావిస్తోంది. దాంతో ఇండియా కూటమి జనాలకు చేరువ కాలేదని అంటోంది.పైగా ఇండియా కూటమిలో పైకి ఉన్నంతగా పరిస్థితి లోపల లేదని బీజేపీ భావిస్తోంది. అక్కడ అంతా ప్రధాని అభ్యర్థులే అంటోంది. ఇండియా కూటమి నుంచి పెద్ద తలకాయలుగా చెప్పుకునే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనర్జీ, ఎన్‌సీపీ చీఫ్ శరద్‌పవార్ ప్రధాని పదవి రేసులో ఉన్నారు. అలాగే మరింత మంది కొత్త నేతలు పోటీ పడినా పడతారు అని అంటున్నారు. అందుకే ప్రధాని మోడీ ఏడాదికో ప్రధానిని చేస్తారా అసలు మీ కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరు అని కూడా ప్రశ్నిస్తున్నారు.బీజేపీ విషయం చూసుకుంటే ఉత్తరాది పట్టు జారదని దానికి అదనంగా కేరళ, తమిళనాడులో కూడా సీట్లు వస్తాయని చెబుతున్నారు. పైగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరోసారి నమో మంత్రం ఫలిస్తుందని మోడీ ఇమేజ్ తోనే ఈసారి బంపర్ విక్టరీ కొడతామని బీజేపీ ధీమాగా చెబుతోంది. కమలం పార్టీ అంచనాలు ఏ మేరకు నిజం అవుతాయన్నది చూడాల్సిందే. అయితే ఆశలకు వాస్తవానికి తేడా ఏమైనా కనిపిస్తే మాత్రం తేడా పార్టీ అని చెప్పుకునే బీజేపీకి అసలైన ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు.నాలుగవ విడత కమల వికాసమా లేక మరోటా అన్నది సూచనాప్రాయంగా తెలియచేస్తుంది అని అంటున్నారు. ఇక మరో మూడు విడతల ఎన్నికలు ఉన్నా 170 కంటే తక్కువ ఎంపీ సీట్లే ఉండడంతో మెజారిటీ ఎవరిది అన్నది మే 13తో ఎంతో కొంత తెలిసిపోతుంది అని అంటున్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కుని ఉపయోగించుకొన్న పోతిన మహేష్



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బస్వ అప్పలస్వామి మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్, రూమ్ నెంబర్ 2, బూత్ నెం.163 లో కుటుంబ సమేతంగా వైఎస్‌ఆర్సిపి నాయకులు పోతిన వెంకట మహేష్ ఓటు హక్కును ఉపయోగించుకొన్నారు. వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొన్న రాష్ట్ర ప్రజలకు, ఎన్టీఆర్ జిల్లా, నగర వాసులు పోతిన మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగం ప్రసాదించిన హక్కు ఓటు- బండారు



**మచిలీపట్నం మే 13 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం ఆంధ్రప్రదేశ్ లో జరిగే నాలుగో విడత ఎన్నికలలో బండారు సత్యనారాయణ సిద్ధార్థ ఆర్కిస్టచర్స్ అధినేత తన సొంత గ్రామం తరకటూరులో సతీమణి రాధారాణి తో కలిసి ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం మనకు కల్పించిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకుడును ఎన్నుకోవాల్సిందిగా కోరారు. మహిళలు రైతులు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయాన్నే క్యూలైన్లో నిలబడిన ఓటరులను అభినందించారు.

## ఉప్పు నిప్పు ఎదురెదురుగా.......

# ధనవంతుని చేతిలో పేదవాడి చేయి

- ప్రజలముందు నేటి నాటకీయ చిరునవ్వులు..
- ఎన్నికల ఫలితాలు వచ్చాక ఏమవుతాయో....

**యేమినేని వెంకట రమణ**





**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజకీయ పార్టీల ఆధిపత్య పోరులో ప్రత్యర్థులు బద్ధ శత్రువులే..ఒకరిని మరొకరు ఓడించడానికి ఎన్నో....ఎన్నెన్నో వ్యూహాలు పన్నుతారో..కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్డీయే కూటమి తరపున పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆషిఫ్ ఒకరిపై మరొకరు గెలవాలనే ధ్యేయంగా ఎన్నికల ప్రచారంలో తీవ్రంగా ఆరోపణలతో పర్యటించారు. ఐతే సుజనా చౌదరి కోట్లాది రూపాయల సంపదతో కుబేరుడు వారసుడుగా ప్రజలు, రాజకీయ నాయకులు భావించారు. దాంతో పెదవాడిపై ధనవంతుని ఎన్నికల బరిలోకి దించారని,ఇది పెదవాడికి ధనవంతుని కి మధ్యజరుగుతున్న పోరు గా పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ పదే పదే బహిరంగ సమావేశంలో మాట్లాడిన సందర్భాలు చాలా ఉన్నాయి.ఐతే సోమవారం జరిగిన ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఓ ఎన్నికల బూత్ వద్ద ఇద్దరూ ఎదురుపడగా..కంటికి కనిపించని కసిని మనస్సులో అణగదొక్కుకొని కరచాలనం చేసుకొన్న సంఘటన చూపరులను విస్మయానికి గురిచేసింది. ఐతే ఎన్నికల ఫలితాలు జూన్ 4 న, వెలువడనుండగా అభ్యర్థులు ఇకమీదట ఎన్నికల ఫలితాలు కోసం క్షణం క్షణం నిద్రలేని, మానసిక ప్రశాంతత లేని రోజులు నిరీక్షణ...నిజంగా వారికి వర్ణాతీతమైన అగ్నిపరీక్షే....

### ప్రజా తీర్పు లో భారీ మెజారిటీ ఖాయం ధీమా వ్యక్తం చేసిన ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

శాసనసభ ఎన్నికల్లో గెలుపు తథ్యమని పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఐదేళ్ల వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలందరూ సిద్ధమయ్యారన్నారు. ఈ ఎన్నికల్లోఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పశ్చిమ నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పరిశీలించారు. భవానీ పురం లోని రవీంద్ర భారతి సర్ ఆర్థర్ కాటన్ నేతాజీ స్కూల్ రైతు బజార్ తదితర పోలింగ్ కేంద్రాల్లో సందర్శించి ఎన్నికల సరళిని గమనించారు. మహిళలు వృద్ధుల తాగునీటి సౌకర్యాల గురించి ఆరా తీశారు. పలువురు మహిళలు రెండు గంటలుగా పైగా ఎండలో ఉంటున్నామని క్యూ లైన్ ముందు కదలకు పోవడం తో అసౌకర్యానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి పోలింగ్ శాతం పెంచాలని కోరారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల అధికారులు ఓటర్ల కోసం టెంట్లను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

### ఎదురుపడ్డ సుజనా - ఆసిఫ్

పోలింగ్ సరళిని పరిశీలించడానికి వచ్చిన సుజనా కు లేబర్ కాలనీ హైస్కూల్ వద్ద వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఎదురుపడ్డారు. సుజనా– ఆసిఫ్ తో కరచాలనం చేసి ముచ్చటించారు. పార్టీలు వేరైనా ప్రత్యర్థిగా చూడనని ఆసిఫ్ సోదర సమానుడని అన్నారు. ప్రత్యర్థిని సైతం సోదరుడిగా భావించిన సుజనా వ్యక్తిత్వాన్ని పలువురు ప్రశంసించారు.సర్ ఆర్థర్ కాటన్ స్కూల్ వద్ద పోలింగ్ కేంద్రాల సరళిని సుజనా చౌదరి పరిశీలిస్తున్న సమయంలో ఇండిపెండెంట్ అభ్యర్థి వైసీపీ మద్దతుదారుడు షేక్ గయాజుద్దీన్ ఐజా ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల వాతావరణంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నించాడు. పోలీసులు రంగ ప్రవేశం చేశాక వెనుతిరిగాడు.యువత ఓటు వేయటానికి పోటీపడ్డారు. మహిళలు వృద్ధులు బారులు తీరి సంయమనం పాటించి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## దివంగత కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తాం....



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 30నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఇప్పటికే వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వాటర్ కూలింగ్ ఫ్రిజ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు కొనసాగిస్తాని ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ కళ్ళే సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం అన్న సమారాధన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం మే 13 : :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాధారణ ఎన్నికలు – 2024 సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన నగరంలోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్ నంబర్ 53లో ఆయన సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో క్యూ లైన్ లో కాకుండా ముందుకు వెళ్లి ఓటు వేయాలని వరుస క్రమంలో ఉన్న ఇతర ఓటర్లు కలెక్టర్ ను కోరినప్పటికీ ఆయన స్వయంగా క్యూలైన్ లో నిలబడి ఓటువేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు.




# ఓటు ప్రతి ఒక్కరి హక్కు



## ఓటు వినియోగించుకున్న ప్రముఖులు

**ఇబ్రహీంపట్నం మే 13(వార్తా ప్రభ ప్రతినిధి):–** మైలవరం నియోజకవర్గం లో 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మైలవరం నియోజకవర్గంలోని కుంటముక్కల గ్రామంలో వైసీపీ నాయకులు జేష్ఠ శ్రీనాథ్ తన సతీమణి సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జస్ట్ రమేష్ బాబు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు మరియు ప్రతి ఒక్కరి బాధ్యత దానిని నిర్వర్తించాలని కోరారు తెలిపారు.

## దుర్గమ్మ సన్నిధిలో శాస్త్రోక్తంగా సుబ్రహ్మణ్యం స్వామి కళ్యాణం



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం షష్టి సందర్భంగా(ప్రతి నెలా షష్టి రోజున జరుపు) దేవస్థానం మహామండపం 7వ అంతస్తు లో ఆలయ అర్చకులుచే శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం మంగళవాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్చారణలు నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించగా , అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. షష్టి సందర్భంగా భక్తులు సుబ్రమణ్య స్వామి వారి కల్యాణంను నందు విశేషముగా పాల్గొన్నారు.శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు కళ్యాణం ను భక్తి శ్రద్దలతో తిలకించారు..



## వరుస ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న ఆలయ ఈవో కె ఎస్ రామరావు





**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై సోమవారం ఆలయ ఈవో కె ఎస్ రామరావు భక్తుల కొరకు దేవస్థానం నందు ఉన్న వివిధ ఏర్పాట్లను ఆకస్మికముగా పరిశీలించారు. ఇందులో భాగముగా క్యూ లైన్లు పరిశీలించి, క్యూ లైన్లోని పలువురు భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు స్వీకరించారు. కొండపైన దర్శనం, లగేజీ కౌంటర్లు, చెప్పుల స్టాండ్ లు, మజ్జిగ పంపిణీ మరియు తదితర ప్రదేశములు పరిశీలించి, సదరు కౌంటర్ల సిబ్బంది తో మాట్లాడి, సదరు కౌంటర్లు మెరుగైన నిర్వహణ కొరకు కావలసిన సౌకర్యాలు అడిగి, భక్తులే మొదటి ప్రాధాన్యత అని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ఈవో తెలిపారు.

## సీబీఎస్ఈ టెన్త్ పరీక్షల్లో ఆముక్త మాల్యద షణ్ముఖి ప్రతిభ

- వికసించిన విద్యా కుసుమానికి అభినందనలు వెల్లువ



**విజయవాడ పశ్చిమ మే 13: (వార్తా ప్రభ ప్రతినిధి)** సీబీఎస్ఈ టెన్త్ పరీక్షల్లో ఆముక్త మాల్యద షణ్ముఖి మంచి ఫలితాలను సాధించడం అభినందనీయమని విజయవాడలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ వంజరపు సూర్యారావు అభినందించారు. ఈ పరీక్షల్లో ఇంగ్లీషులో 93, హిందీలో 92 ,మ్యాథమెటిక్స్ స్టాండర్డ్ లో 89, సైన్స్ లో 95, సోషల్ సైన్స్ లో 98, అడిషనల్ సబ్జెక్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో 94 మార్కులను ఆముక్త మాల్యద సాధించడం జరిగింది. ఆముక్త మాల్యద, ఆమె తల్లిదండ్రులు సవతం ఫణి కుమార్ శ్రీనివాస్, వాణి గురు కుమారి లను స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు అభినందించారు. రంగారెడ్డి జిల్లాలోని ద గ్లోబల్ ఎడ్జ్ స్కూల్లో ఆముక్త మాల్యద చదవడం జరిగింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస



**విజయవాడ పశ్చిమ మే 13 : (వార్తా ప్రభ ప్రతినిధి)** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తన ఓటు హక్కును వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం భవానిపురంలోని సర్ ఆర్థర్ కాటన్ పబ్లిక్ స్కూల్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 24 లో ఆకుల శ్రీనివాస్ ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను ఆకుల శ్రీనివాస్ కోరడం జరిగింది.ఐతే ప్రతిఒక్కరు నేడు చైతన్య వంతులై ఓటు హక్కుని వినియోగించుకొన్న రాష్ట్ర, నగర,ఓటర్లు కి ఆకుల శ్రీనివాస్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు హక్కును ఉపయోగించుకొన్న బుద్దా వెంకన్న దంపతులు



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో ఓటు హక్కు వినియోగించుకున్న ఉత్తరాంధ్ర పార్లమెంటరీ ఇంచార్జి,మాజి ఎమ్ ఎల్ సి బుద్దా వెంకన్న వారి సతీమణి భూలక్ష్మి. కాగా రాష్టానికి బంగారు భవిష్యత్తు కోసం గతంలో ఎన్నడూ లేనంత గా తరలివచ్చి ఓటేసిన అందరికీ బుద్దా దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల బూత్ ఏజంటు గా పనిచేసిన బుద్దా తనయ



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం,మల్లికార్జున పేట,రాజస్థానీ హిందీ విద్యాలయంలో గల 166 బూత్ ఎన్డీయే కూటమి బూత్ ఏజెంట్గా ఉత్తరాంధ్ర పార్లమెంటరీ ఇంచార్జి,మాజి ఎమ్ ఎల్ సి బుద్ధా వెంకన్న కుమార్తే ప్రత్యూష పాల్గొన్నారు. ఇక్కడ ఎవ్వరు ఏ హెూదాలో ఉన్న సామాజిక మార్పుకోసం అందరూ తన తన బాధ్యతగా ముందుకు రావాలని బూత్ ఏజంటుగా విధులు నిర్వహించిన ప్రత్యూష ప్రజలకు సందేశం ఇచ్చారని బుద్దా వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ పోలింగ్ బూత్ ల సుడిగాలి పర్యటన



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బస్వ అప్పలస్వామి మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్, రూమ్ నెంబర్ 2, బూత్ నెం.163 లో కుటుంబ సమేతంగా ఓటుహక్కు వినియోగించుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు పోతిన వెంకట మహేష్అనంతరం పోలింగ్ బూత్ ల సుడిగాలి పర్యటన నిర్వహించారు. అన్నపూర్ణాదేవి స్కూల్,చిట్టినగర్ మట్టా లాజరు స్కూల్, ఆర్ సి ఎం స్కూల్ , చిట్టినగర్,పాల ఫ్యాక్టరీ ఎస్ ఏ ఎస్ కళాశాల,పాల ఫ్యాక్టరీ వంగవీటి మోహన్ రంగా స్కూల్, ఆర్డర్ కాటన్ స్కూల్ భవానిపురం ,ఆర్టీసీ వర్క్ షాప్ విద్యాధరపురం,లేబర్ కాలనీ విద్యాధరపురం,సిమెంట్ రోడ్ హేమ గ్యాస్ కంపెనీ వద్ద మాలంపాటి స్కూల్ ,జ్యోజి నగర్ ,ఊర్మిళా నగర్ రెడ్డి కాలనీ.మరియు ఆటో స్టాండ్ వద్ద సిద్ధం కృష్ణారెడ్డి స్కూల్ , తదితర ప్రాంతాల్లో ఉన్న బూతులు సందర్శించారు. బూతులలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించిన ఓటర్లతో మాట్లాడి క్యూ లైన్ సరి చేస్తూ ఓటింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని ఎన్నికల అధికారులతో పోతిన వెంకట మహేష్ మాట్లాడారు.

# నేను ఓటు వేసాను... మరి మీరు???

## ఓటు హక్కును వినిగించుకోవాలని సామాజిక బాధ్యతగా దూండి రాజేష్ ప్రచారం




**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోషల్ మీడియా ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని సందేశాన్ని పంపుతూ ఎంతో మంది తమకు తోసిన విధంగా అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో తాము ఓట్లేశామని మరి మీరూ... అంటూ తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు సతీసమేతంగా సోషల్ మీడియాలలో ఓటర్లు ని చైతన్య వంతులను చేయడంలో తమవంతు భాద్యతగా ప్రచారం చేశారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో ముగిసిన ఓటింగ్..

**శ్రీ సత్యసాయి మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ సత్యసాయి జిల్లాలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ శాతం వివరాలు ఇలా ఉన్నాయి. అత్యధికంగా పెనుకొండ నియోజకవర్గంలో 78. 77 శాతం, అత్యల్పంగా కదిరి నియోజకవర్గంలో 72. 24 శాతం నమోదైంది. రాప్తాడు 73. 01, హిందూపురం 73. 32, మడకశిర 74. 25, పుట్టపర్తి 75. 22, ధర్మవరం 76. 10 శాతం నమోదైనట్లు కలెక్టర్ కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# కృష్ణా జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు!!!

## పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు!!!

**మచిలీపట్నం మే 13 : :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సోమవారం దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు మచిలీపట్నంలో ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. చెదురు మదురు సంఘటన మినహా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సజావుగా అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఓటు వేయటానికి ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు. నూతనంగా ఓటు వచ్చిన ఓటర్ లు ఓటు వేయడానికి ఆసక్తిగా క్యూలైన్లో నిలబడి మరి ఓటు వేశారు. వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఓటర్లు చాలా ఉత్సాహంతో ఓటు వేయడానికి ఆసక్తి చూపించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలపై తమ భవిష్యత్తు ఆధారపడి ఉందని రైతులు, యువత ,నిరుద్యోగులు ,రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు ఓటు వేయడానికి పోటీ పడ్డారు.ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శాంతిభద్రతలకు ఎటువంటి విగాథం కలుగాకుండా ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు, సిఆర్పిఎఫ్ బలగాలు



భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహించారు.కృష్ణా జిల్లాలో ఒక పార్లమెంట్ ఏడు శాసనసభ నియోజకవర్గాలకు సారసరి సాయంత్రం 6 గంటలకు వచ్చిన నివేదిక ప్రకారం 70% పైగా ఓటింగ్ పూర్తి చేశారు. సాయంత్రం 6:00 గం తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల వద్ద పలుచోట్ల భారీగా క్యూలైన్లో ప్రజలు ఉండటం వారంతా ఓట్ హక్కును సద్వినియోగం చేసుకునే అంతవరకు అధికారులు ఓటింగ్ నిర్వహించారు.కృష్ణాజిల్లా మొత్తం ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఓటింగ్ అనంతరం ఓటింగ్ యంత్రాలను, వివి ప్యాడ్ లను మూడంచల భద్రత నడుమ కృష్ణా విశ్వవిద్యాలయంలో భద్రపరిచారు.

# పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకొన్న వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్

**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54 వ డివిజన్ ఆర్ సి ఎం స్కూల్ లో. 199 బూత్ లో ఓటు హక్కును వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ వినియోగించారు.

**ఓటు హక్కు వినియోగం మనందరికీ సామాజిక బాధ్యత**



**పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ సోమవారం తన ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ....విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఈ రోజు ఓటు హక్కు వినియోగించుకున్నాను ప్రతి ఒక్కరూ తమఓటు హక్కు వినియోగించుకోవాలి అది మనందరి సామాజిక బాధ్యత అన్నారు. ఎలక్షన్ కమిషనర్.పోలింగ్ బూత్ లో ఏర్పాట్లు అన్నీ బాగానే చేశారు. కానీ ఒక గంట సేపు ఈవీఎంలు పనిచేయడం ఆగాయని ఇది సాంకేతిక లోపమని అభిప్రాయం వ్యక్తం చేశారు.అధికారులు వచ్చి సరి చేశారు మళ్లీ పోలింగ్ మొదలైంది ఉదయం గంట లేటుగా మొదలు అయింది కాబట్టి సాయంత్రం గంట సేపు సమయం పెంచాలి అని అధికారులను కోరడం జరిగిందన్నారు. ఓటు హక్కును ఉపయోగించే ప్రతి ఓటరు ఎంతో ఓపికగా క్యూలో నిలబడడంతో గతంలో కంటే నేడు ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్య పెరిగిందన్నారు. ఓటు ఎవరికైనా వేయని. ఓటర్లు ఎంతో సమయాన్ని కేటాయించడం అభినందనీయం అని ఆషిఫ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్.సి.యం స్కూల్ బూత్ లో ఫతావుల్లా -ఆసిఫ్ మధ్య వాగ్యుద్ధం

- ఎన్నికల నిబంధనలు అందరికీ ఒకేలా వర్తించవా...ప్రశ్నించిన ఫతావుల్లాహ్
- పోలీసుల జోక్యంతో సర్దుమణిగిన వివాదం



**విజయవాడ పశ్చిమ మే 13 : (వార్తా ప్రభ ప్రతినిధి)**వైసిపి పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్, తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా మధ్య వాగ్యుద్ధం చోటుచేసుకుంది. సోమవారం అమ్మ హెూటల్ దగ్గర ఉన్న ఆర్సిఎం స్కూల్ బూత్ నెంబర్ 198 లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగానే ఫతావుల్లా ఎంపీ అభ్యర్థికి ఓటు వేశారు. తర్వాత ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేసేందుకు వెళ్ళగా అక్కడ ఈవీఎం మొరాయించడంతో దాదాపు గంటసేపు ఓటింగ్ ప్రక్రియ నిలిచింది. ఈ లోగా ఓటింగ్ పరిశీలనలో భాగంగా అక్కడికి వచ్చిన వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ పోలింగ్ బూత్ లోనే ఉండిపోయారు. దాదాపు గంట తర్వాత ఈవీఎం సరి కావడంతో ఫతావుల్లా వల్ల ఓటు వేసి బయటకు వచ్చినా ఆసిఫ్ లోపలే ఉండడం చూసి ఆయన్ని బయటికి పంపించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్యుద్ధం చోటుచేసుకుంది. చివరికి పోలీసులు అధికారులు ఇరువురికి నచ్చజెప్పి బయటకు పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

**ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి నేత ఫతావుల్లా** స్థానిక అమ్మ హెూటల్ సమీపంలోని ఆర్సిఎం స్కూల్లో బూత్ నెంబర్ 198లో తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయాన్నే పోలింగ్ బూత్ కి వెళ్ళిన ఆయన ఓటు వేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను కోరినట్లు చెప్పారు.

# ప్రైవేటు హెూటల్లో పొంచివున్న వైసీపీ ఐప్యాక్ దళాలు

- ఓటర్లు లిస్టుతో అనధికార కార్యకలాపాలు
- భగ్నం చేసిన బీజేపీ నాయకులు చొరవతో తోకముడిసిన ఐ ప్యాక్ టీమ్



**విజయవాడ పశ్చిమ మే 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఐప్యాక్ టీమ్ అనధికార చర్యలకు బీజేపీ నాయకులు చొరవతో పోలీసులు రంగంలోకి దిగగానే ఐ ప్యాక్ తోకముడిసిన సంఘటన విజయవాడ నగరంలో సంచలనం రేపిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. వన్ టౌన్ పోలీసు స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్న రాయల్ హెూటల్ సెంటర్ నందు రాయల్ బ్యాంకుట్ హాల్లో సోమవారం వైసిపికి మద్దతుగా ఐప్యాక్ టీం 15 లాప్టాప్ లతో మరియు 30 మంది గ్రూప్ సభ్యులు ఓటర్ లిస్టులతో అనధికార కార్యకలాపాలకు తెరలేపారు. స్థానిక కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ మరియు 54వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ పర్యవేక్షణలో జరుగుతుందని తెలుసుకున్న బిజెపి నాయకులు పోతిన అచ్యుతరావు, యువనాయకులు పోతిన అవినాష్ మరియు వారి అనుచరులతో అడ్డుకోగా ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఎలక్షన్ కమిషన్ మరియు పోలీసులకు పిర్యాదు చెయ్యగా వారు వచ్చి అక్కడ నుంచి ఐప్యాక్ టీం వారిని పంపించివేశారు. దానిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎలక్షన్ కమిషన్ వారిని కోరారు.

# ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి- ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి మే 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బెల్లంపల్లిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం బెల్లంపల్లి పట్టణంలో పోలింగ్ బూతులను పోలింగ్ సరళినీ పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ పోలింగ్ బూత్ వద్ద ఉన్న నాయకులను కార్యకర్తలను కలిసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూసుకోవాలని వారికీ సూచిం చారు.బెల్లంపల్లి నియోజకవర్గ ంలోని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని కోరిన బెల్లంపెల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వా మి..... అయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత , కౌన్సిలర్ బండి ప్రభాకర్, కౌన్సిలర్ లు,నిలికృష్ణ, నాయకులు చిలుముల శంకర్, సూరిబాబు, దావ రమేష్, ముని మంద రమేష్,రొడ్డ శ్యామ్,లాయర్ మనోహర్,కంకటి శ్రీనివాస్, గాలి శ్రీనివాస్, నెల కంటి శ్రీధర్ నెల్లి రమేష్, నాతరిస్వామీ,సూరం బానేష్, కృష్ణ మోహన్,మురళి, యువ నాయకులు, జమ్మికుంట విజయ్ హరీష్,ప్రదీప్,మాలమహానాడు నాయకులు కుంబాల రాజేష్, మైనారిటీ నాయకులు ఖదీర్, మహిళా నాయకులు రొడ్డ శారద, తదితరులు పాల్గొన్నారు

# తమ ఓటు హక్కును వినియోగించుకున్న నేతలు



**కుత్బుల్లాపూర్ మే 13 (వార్తాప్రభ)** : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో సిద్ధార్థ హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 493 లో సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# మదర్స్ డే సందర్భంగా మహిళా మణులకు సత్కారం



**సనత్ నగర్, మే 13 (వార్తాప్రభ)** సనత్ నగర్, తులసి నగర్ లో మదర్స్ డే సందర్భంగా తులసి నగర్ కమిటీ హాల్లో పెద్ద ఎత్తున మహిళలందరికీ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలుగు మహిళా సేవ సమితి అధ్యక్షురాలు కానూరు జయశ్రీ అతిథిగా పాల్గొన్న ఈ యొక్క కార్యక్రమంలో అరుణశ్రీ యాదవ్, మల్లేశ్వరి, అనిత, సులోచన మరియు అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏం. ఆంజనేయులు యాదవ్, రామ్మోహన చారి ,మల్లేష్, విద్యాసాగర్, విష్ణు గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ ను పరిశీలించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం మే 13 (వార్తాప్రభ)** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు లోని పోలింగ్ బూత్ ను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పోలింగ్ బూత్ లోని అధికారులకు ఎంత శాతం పోలింగ్ నమోదయిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి వెళ్లిపోయారు.



విజయవాడలో ఓటుహక్కు వినియోగించుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి. **వార్తా ప్రభ, విజయవాడ**



అజిత్ సింగ్ నగర్ లోని వివేకానంద సెంటినరి హైస్కూల్ నందు కుటుంబసమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు **–వార్తా ప్రభ, విజయవాడ**

# పోలింగ్ ప్రశాంతం

- అక్కడక్కడ చెదురు ముదురు సంఘటనలు
- పోలింగ్ కు పోటెత్తిన మహిళలు





**ఇబ్రహీంపట్నం, మే 13 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లలో చైతన్యం వెల్లివిరిసింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు ముందే ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. సుమారు గంట సమయం నుంచి రెండు గంటల సమయం పాటు క్యూలో ఓపికగా నిల్చొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, యువ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మండల పరిధిలో చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూలపాడు జడ్పీ హైస్కూల్ లో దొంగ ఓటు వేసిన టీడీపీ కార్యకర్తను పట్టుకున్నారు. వైసీపీ నేతలు, టీడీపీ నేతల మధ్య ఘర్షణ జరిగింది. పోలింగ్ బూత్ గేటు బయట వైసీపీ నేతలు ధర్నాకు దిగడంతో పోలీసులు లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. పోలింగ్ ఏజెంట్లు అభ్యంతరం తెలిపినా నిలిపివేయకుండా దొంగ ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చిన పోలింగ్ అధికారిని వెంటనే ఎన్నికల విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులను వైసీపీ నాయకులు అడ్డుకున్నారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పోలీసులు లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. కొండపల్లి జడ్పీ బాలికల హైస్కూల్ బూత్ లో టీడీపీ నాయకులు కారులో పార్టీ జెండాతో లోపలికి వెళ్లడంతో వైసీపీ నాయకులు అభ్యంతరం తెలిపారు. రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకుని సర్ది చెప్పి టీడీపీ నాయకులను బయటకు పంపేశారు. ఇదే బూత్ లో ఒక ఓటరు పోలీసులతో దురుసుగా ప్రవర్తించి వాగ్వాదానికి దిగడంతో అతన్ని బయటకు తోసివేశారు. గుంటుపల్లి జడ్పీ హైస్కూల్ లో టీడీపీ నేత పాలడుగు దుర్గా ప్రసాద్ కారుపై దాడి జరిగింది. ఆయన ప్రత్యర్థులు కారు అద్దాలను ధ్వంసం చేశారు. కిలేశపురంలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. కొండపల్లి జడ్పీ బాలుర హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 162లో పోలింగ్ ప్రారంభ సమయంలో వైసీపీ, టీడీపీ ఏజెంట్ల మధ్య వాగ్వాదం జరిగి 45 నిమిషాలు పోలింగ్ నిలిచిపోయింది. 163వ నెంబర్ బూత్ లో ఈవీఎంలు మొరాయించి పోలింగ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. కొండపల్లి దామెర్ల వారి వీధిలోని వీవీఎం స్కూల్ లో ఒకే ఇరుకు మార్గం ఉండటంతో ఓటర్లు లోపలికి, బయటకు వెళ్లి వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలో వేచి ఉండటంతో మహిళా ఓటర్ల నాడి అంతుపట్టడం లేదు. కొండపల్లి జడ్పీ బాలుర, బాలికల హైస్కూల్, గుంటుపల్లి జడ్పీ హైస్కూల్ లో 7:30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. కిలేశపురంలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల సమయంలోపు వచ్చిన ఓటర్లకు స్లిప్పులు ఇచ్చి ఓటు వేయించారు. గుంటుపల్లిలో 6:03 గంటలకు ఓటు వేసేందుకు వచ్చిన దంపతులను పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో వారు ఓటు వేయకుండానే వెనుదిరిగారు.

# రష్మిక.. మూడు పెద్దవి.. మరో మూడు చిన్నవి..



నేటితరం కథానాయికల్లో స్పీడున్న భామగా రష్మిక మందన్నకు గుర్తింపు ఉంది. బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో ప్రస్తుతం దేశంలోని టాప్ హీరోయిన్లలో రష్మిక మందన్న ఒకరు అనే విషయాన్ని కాదనలేం. అలియా భట్ తర్వాత పలు భాషల్లో వరుస సినిమాలు చేస్తున్న ఏకైక నటి రష్మిక మందన. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లి పాత్రతో రష్మిక క్రేజ్ అమాంతం పెరిగింది. నేషనల్ క్రష్ గా వెలిగిపోతున్న రష్మిక కెరీర్ కి ఇది బిగ్ బూస్ట్ నిచ్చిందని చెప్పాలి. ఇటీవలే %-%యానిమల్%-% చిత్రంలోను అద్భుత నటనతో కట్టి పడేసింది రష్మిక. రష్మిక ఈ ఏడాది కొన్ని అతిపెద్ద విడుదలలతో వేవ్స్ క్రియేట్ చేయబోతోంది. వీటిలో మూడు భారీ చిత్రాలు, మరో మూడు చిన్న చిత్రాలు ఉన్నాయి. సల్మాన్‌తో సికిందర్: తాజా సమాచారం మేరకు రష్మిక మరో క్రేజీ ఆఫర్ ని ఛేజిక్కించుకుంది. బాలీవుడ్ కండల హీరో సల్మాన్ ఖాన్ సరసన %-%సికిందర్%-%కి సంతకం చేసిందని సమాచారం. ఇది తన కెరీర్ లో మరో గేమ్ ఛేంజర్ గా మారుతుందని అంచనా. సికిందర్ చిత్రానికి ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండడం ఆసక్తికరం. సాజిద్ నడియాద్ వాలా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈద్ కానుకగా విడుదల కానుంది. పుష్ప 2లో క్రేజీగా.. అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పుష్ప 2 లో రష్మిక తిరిగి శ్రీవల్లిగా అభిమానులను అలరించనుంది. మొదటి భాగంలో డీగ్లామరస్ పాత్రలో రష్మిక నటనకు ప్రజలు మంత్రముగ్ధులయ్యారు. ఇప్పుడు పార్ట్ 2లోను రక్తి కట్టించే సన్నివేశాల్లో రష్మిక కనిపించనుంది. పుష్ప 1 కంటే రెట్టింపు యాక్షన్ తో పార్ట్ 2 అలరించనుందని సమాచారం. చావాలో .. తదుపరి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించనున్న హిందీ చిత్రం చావాలో రష్మిక కథానాయికగా కనిపించనుంది. ఇందులో విక్కీ కౌశల్ కథానాయకుడు. చావా హిస్టారికల్ కథాంశంతో రూపొందుతోంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా ఒక చారిత్రక నాటకంగా ఇది తెరకెక్కుతోంది. విక్కీ టైటిల్ పాత్రను పోషిస్తున్నాడు. శంభాజీ మహరాజ్ భార్య ఏసు భాయ్ బోన్సలే పాత్రలో రష్మిక కనిపించనుంది. ది గర్ల్ ఫ్రెండ్ .. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రష్మిక తెలుగు చిత్రం గర్ల్‌ఫ్రెండ్ షూటింగ్ లో ఉంది. రష్మిక 28వ పుట్టినరోజును పురస్కరించుకుని, ది గర్ల్‌ఫ్రెండ్ మేకర్స్ సోషల్ మీడియాలో పోస్టర్‌లను షేర్ చేయగా అద్భుత స్పందన వచ్చింది. గీతా ఆర్ట్స్ అండదండలతో రూపొందుతున్న చిత్రమిది. పోస్టర్లను బట్టి ఈ సినిమాలో రష్మిక కాలేజీ స్టూడెంట్‌గా నటిస్తోందని భావిస్తున్నారు. కుబేరలో ... మరోవైపు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న కుబేర చిత్రంలో ధనుష్ సరసన రష్మిక కథానాయికగా నటిస్తోంది. ఇందులో నాగార్జున ఒక కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ధనుష్, నాగార్జున లుక్ లు రిలీజ్ చేయగా వాటికి అద్భుత స్పందన వచ్చింది.

# ఈ ఫుడ్స్ మీ పిల్లలకు పెడుతున్నారా ?? అయితే వాళ్ళు చాలా డేంజర్ లో ఉన్నట్లే !!



ఈ కాలంలో పిల్లలకు స్నాక్స్ కింద అనేక రకాల జంక్ ఫుడ్స్ పెడుతున్నారు తల్లి దండ్రులు. పిల్లలకు వారికి దగ్గరవుతారు అనే ఉద్దేశంతో చాక్లెట్ లేదా ఐస్‌క్రీమ్ కొనిపెడుతుంటారు మరికొంతమంది పేరెంట్స్. కానీ ఇలాంటి జంక్ ఫుడ్స్ పెట్టటం వల్ల మీ పిల్లలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వారిలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. రెగ్యులర్‌గా పిల్లలు తినే ఈ జంక్‌ఫుడ్స్ చాలా ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. పిల్లల ఎక్కువగా తినే జంక్ ఫుడ్స్ లో చిప్స్ ఎక్కువగా తింటుంటారు. ఈ చిప్స్ తినడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఈ కాలంలో పిల్లలకు స్నాక్స్ కింద అనేక రకాల జంక్ ఫుడ్స్ పెడుతున్నారు తల్లి దండ్రులు. పిల్లలకు వారికి దగ్గరవుతారు అనే ఉద్దేశంతో చాక్లెట్ లేదా ఐస్‌క్రీమ్ కొనిపెడుతుంటారు మరికొంతమంది పేరెంట్స్. కానీ ఇలాంటి జంక్ ఫుడ్స్ పెట్టటం వల్ల మీ పిల్లలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వారిలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. రెగ్యులర్‌గా పిల్లలు తినే ఈ జంక్‌ఫుడ్స్ చాలా ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. ఈ కాలంలో పిల్లలకు స్నాక్స్ కింద అనేక రకాల జంక్ ఫుడ్స్ పెడుతున్నారు తల్లి దండ్రులు. పిల్లలకు వారికి దగ్గరవుతారు అనే ఉద్దేశంతో చాక్లెట్ లేదా ఐస్‌క్రీమ్ కొనిపెడుతుంటారు మరికొంతమంది పేరెంట్స్. కానీ ఇలాంటి జంక్ ఫుడ్స్ పెట్టటం వల్ల మీ పిల్లలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వారిలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. రెగ్యులర్‌గా పిల్లలు తినే ఈ జంక్‌ఫుడ్స్ చాలా ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. పిల్లల ఎక్కువగా తినే జంక్ ఫుడ్స్ లో చిప్స్ ఎక్కువగా తింటుంటారు. ఈ చిప్స్ తినడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. ఎందుకంటే వీటిలో కొవ్వులు, ఉప్పు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. పిల్లల ఎక్కువగా తినే జంక్ ఫుడ్స్ లో చిప్స్ ఎక్కువగా తింటుంటారు. ఈ చిప్స్ తినడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. ఎందుకంటే వీటిలో కొవ్వులు, ఉప్పు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. మరొకటి నూడుల్స్.. వీటిని చాలా త్వరగా వండవచ్చు అనే ఉద్దేశంతో ఎక్కువగా పిల్లలకు నూడుల్స్ పెడుతుంటారు పేరెంట్స్. కానీ ఈ నూడుల్స్‌లో ఉప్పు క్కువగా, పోషకాలు తక్కువగా ఉంటాయి. దీంతో బరువు పెరగడం తో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. మరొకటి నూడుల్స్.. వీటిని చాలా త్వరగా వండవచ్చు అనే ఉద్దేశంతో ఎక్కువగా పిల్లలకు నూడుల్స్ పెడుతుంటారు పేరెంట్స్. కానీ ఈ నూడుల్స్‌లో ఉప్పు క్కువగా, పోషకాలు తక్కువగా ఉంటాయి. దీంతో బరువు పెరగడం తో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా ఎక్కువ. ఈ కాలం లో పిల్లలు నుండి పెద్దవారి వరకు పిజ్జాలు తినటానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పిజ్జాలలో చీజ్, సాస్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే చాలా ఎక్కువ కేలరీలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వల్ల పిల్లల్లో జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు రావచ్చు. ఈ కాలం లో పిల్లలు నుండి పెద్దవారి వరకు పిజ్జాలు తినటానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. పిజ్జాలలో చీజ్, సాస్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే చాలా ఎక్కువ కేలరీలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వల్ల పిల్లల్లో జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, ఇతర ఆరోగ్య సమస్యలు రావచ్చు. పిజ్జాల తో పాటు బర్గర్లను చాలా ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వాటిలో ప్రిజర్వేటివ్స్, కృత్రిమ పదార్థాలు మిక్స్ చేస్తారు. వీటిలో చాలా ఎక్కువ కేలరీలు, కొవ్వు, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శరీరానికి దీర్ఘకాలికంగా హాని కలిగిస్తాయి. పిజ్జాల తో పాటు బర్గర్లను చాలా ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వాటిలో ప్రిజర్వేటివ్స్, కృత్రిమ పదార్థాలు మిక్స్ చేస్తారు. వీటిలో చాలా ఎక్కువ కేలరీలు, కొవ్వు, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శరీరానికి దీర్ఘకాలికంగా హాని కలిగిస్తాయి. ప్యాకేజ్డ్ ఫుడ్స్ లో చాలా తక్కువ పోషకాలు కలిగి ఉంటాయి. పిల్లలు వీటిని తినడం ద్వారా ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ముందుగా ప్యాక్డ్ స్నాక్స్‌లో సాధారణంగా ఉప్పు, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి వంటి వ్యాధులకు దారితీస్తాయి. ప్యాకేజ్డ్ ఫుడ్స్ లో చాలా తక్కువ పోషకాలు కలిగి ఉంటాయి. పిల్లలు వీటిని తినడం ద్వారా ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ముందుగా ప్యాక్డ్ స్నాక్స్‌లో సాధారణంగా ఉప్పు, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు, ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వ్యాధి వంటి వ్యాధులకు దారితీస్తాయి. షుగరీ క్యాండీస్, చాక్లెట్లలో ఎక్కువ చక్కెర ఉంటుంది. పిల్లలు ఇవి తింటే దంతాలు పాడైపోవచ్చు. పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు వంటి నోటి అనారోగ్యాలకు దారితీస్తుంది. వీటిలో ప్రిజర్వేటివ్స్, కృత్రిమ రసాయనాలు, కేలరీలు సైతం అతిగా ఉంటాయి. షుగరీ క్యాండీస్, చాక్లెట్లలో ఎక్కువ చక్కెర ఉంటుంది. పిల్లలు ఇవి తింటే దంతాలు పాడైపోవచ్చు. పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు వంటి నోటి అనారోగ్యాలకు దారితీస్తుంది. వీటిలో ప్రిజర్వేటివ్స్, కృత్రిమ రసాయనాలు, కేలరీలు సైతం అతిగా ఉంటాయి. చాలా రకాల చికెన్ నగ్గెట్స్‌లో మాంసం, కొవ్వు, కేలరీలు పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. వీటిని నూనెలో వేయించడం వల్ల కూడా కొవ్వు, కేలరీలు పెరుగుతాయి. వీటిలో ఎక్కువ మొత్తంలో ప్రిజర్వేటివ్స్ ఉంటాయి కాబట్టి, పిల్లలకు ఇవ్వకుండా ఉండటమే మంచిది. చాలా రకాల చికెన్ నగ్గెట్స్‌లో మాంసం, కొవ్వు, కేలరీలు పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. వీటిని నూనెలో వేయించడం వల్ల కూడా కొవ్వు, కేలరీలు పెరుగుతాయి. వీటిలో ఎక్కువ మొత్తంలో ప్రిజర్వేటివ్స్ ఉంటాయి కాబట్టి, పిల్లలకు ఇవ్వకుండా ఉండటమే మంచిది.

# ఎర్ర అరటిపండ్లు ఎక్కడ కనపడ్డా వెంటనే కొనేయండి.. ఎందుకంటే.?




సాధారణంగా మనం రకరకాల అరటిపళ్లను చూశాం.. తిన్నాం కూడా.. చక్కెరకేళి, అమృతపాణి, కర్పూర, పచ్చ అరటి, కొమ్ము చక్కెరకేళి, బూడిద చక్కెరకేళి ఇలా రకరకాల అరటిపళ్లు చూశాం. అలాగే ఎర్రటి అరటిపళ్లు కూడా మనం చూశాం. అయితే వీటన్నికంటేకూడా ఈ ఎర్రటి అరటిపళు ఎక్కువ పోషక విలువలు కలిగి ఉంటాయన్న సంగతి మీకు తెలుసా? మన దేశంలో చాలా తక్కువగా కనిపిస్తాయి ఎర్రటి అరటిపళ్లు. కానీ ఆస్ట్రేలియా, ఇతర దేశాల్లో ఈ పళ్లకు చాలా డిమాండ్ ఉంటుంది. అవును ఎర్రటి అరటి పండు మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఎన్నో అధ్యయనాలు తేల్చి చెప్పాయి. మీరు ఎర్ర అరటిపండు ఎప్పుడైనా తిన్నారా..? పసుపు అరటిపండు కంటే దీనిలో ఎక్కువ పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతూ ఉంటారు. మన దగ్గర ఎప్పుడూ దొరికే అరటిపండ్లతో పోలిస్తే కెరోటినాయిడ్లు, విటమిన్–సి ఇందులో ఎక్కువ. మీ రోగనిరోధక వ్యవస్థ, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియకు ఇవి ప్రయోజనం చేకూరుస్తాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూపర్ ఆప్షన్ ఈ ఎర్రటి అరటిపండు. అధిక ఫైబర్ కంటెంట్, తక్కువ క్యాలరీ కంటెంట్ కారణంగా, ఎర్రటి అరటిపండ్లు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తాయి. దీంతో తినే ఆహారం తగ్గి బరువు తగ్గుతారు. కంటి ఆరోగ్యానికి కూడా ఇది ఎంతోబాగా తోడ్పడుతుంది. ఎర్రటి అరటిపండ్లలోని ప్రిబయోటిక్స్, ఫైబర్, మంచి గట్ ఫ్లోరా పెరుగుదలకు తోడ్పడతాయి. వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఎర్రటి అరటిపండ్లు తినడం వల్ల మీ ప్రేగు కదలికలు మెరుగుపడతాయి.

# జవహర్ నగర్ లో ప్రశాంతంగా ముగిసిన లోకసభ ఎన్నికలు

ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు జవహర్ నగర్ –డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్




**జవహర్ నగర్,మే,13:(వార్తా ప్రభ)** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన లోకసభ ఎన్నికలు ఈ రోజుతో ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారీ పోలీసు బాలగాల మధ్య ఏలాంటి ఆవరోధాలు లేకుండా జవహర్ నగర్ ప్రజలంతా తమ ఓటు హాక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారని , ఇంతటి ప్రశాంత ఎన్నికలు జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అయన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి- కే.యం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ మే 13 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ లో, సత్ గ్యాన్ హైస్కూల్లో బూత్ నంబర్ 504లో సోమవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# ఓటు చాలా బలమైనది, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

–బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా



**దుండిగల్ మే 13 (వార్తాప్రభ)** : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల్ గాగిల్లాపూర్ లో సోమవారం ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కి ప్రజలు తరలివచ్చారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మోర్చా అధ్యక్షురాలు నడికట్ల రోజా మాట్లాడుతూ... ఓటు చాలా బలమైనదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సరియైన నాయకున్ని ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పట్టణ ప్రముఖులు

**బెల్లంపల్లి మే 13 (వార్తాప్రభ)** పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణం పట్టణ ప్రధమ పౌరురాలు జక్కుల శ్వేత శ్రీధర్, పట్టణ కౌన్సిలర్లు, బెల్లంపల్లి ఎమ్మెల్యే పర్సనల్ పిఏ గడ్డం ప్రసాద్, కుటుంబ సామెతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు పట్టణ సీనియర్ నాయకులు కార్యకర్తలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఆయా పోలింగ్ కేంద్రాలలో బాధ్యతయుతంగా వినియోగించు కున్నారు. ప్రతి ఒక్కరూ విధిగా అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని సమర్ధవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని వారందరు సూచించారు...



మల్కాజ్ గిరి పార్లమెంటరీ సెగ్మెంట్, మల్లాపూర్ ఎంపీపీ స్కూల్, సుభాష్ నగర్ పోలింగ్ బూత్ నంబర్ 184 కుటుంబ సమేతంగా ఓటు హక్కును టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్, వారి సతీమణి ఎంబి దుర్గా మాధవి యాదవ్ మరియు కుటుంబ సభ్యులు వినియోగించుకున్నారు. **–వార్త ప్రభ, హైదరాబాద్**

## పోలింగ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు



**విస్సన్నపేట,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు సందర్భంగా విధులు నిర్వహించిన పోలింగ్ నిర్వాహకులను తిరువూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## లా అండ్ ఆర్డర్ సూపర్



**విస్సన్నపేట,మే 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామపంచాయతీ మిట్ట గూడెం గ్రామంలో పోలింగ్ సమయం ముగిసిన తర్వాత 300 మందికి పైగా ఆడపడుచులు క్యూలో నిలిచి ఉండటంతో వారందరికీ సీరియల్ నెంబర్ ఇవ్వటం జరిగింది. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తిరువూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పోలింగ్ 79.28 శాతం పోల్ కావడంతో ఆఖరి ఓటు నమోదు చేసుకుని పంపుతామని అధికారులు తెలిపారు. ఎస్ఐ రామకృష్ణ పథకం ప్రకారం పోలింగ్ బూత్ పరిధి బయట ఉన్న వారిని లోనికి రానీయకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు పావులు కలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ మైనార్టీ నేత అన్వర్ షరీఫ్




**శేరిలింగంపల్లి,మే 13 (వార్తాప్రభ) :** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం చెందిన బీఆర్ఎస్ పార్టీ ముస్లిం మైనారిటీ నేత ఎం.డి.అన్వర్ షరీఫ్,శేరిలింగంపల్లి మండలం తన సొంత గ్రామమైన మియపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమ వారం తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎం.డి.అన్వర్ షరీఫ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు ఉన్న ప్రతి యువత తమ ఓటు హక్కును ఉపయోగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## ఓటు హక్కును వినియోగించుకున్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.



**కూకట్ పల్లి,మే 13 (వార్తాప్రభ) :** పార్లమెంట్ ఎన్నికలో భాగంగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని వీవీ నగర్ అపార్ట్స్ వెల్ఫేర్ పోలింగ్ బూత్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ సరలీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.




**శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ ఏం. ఆంజనేయులు యాదవ్ సనత్ నగర్ లో నెహ్రూ పార్క్ లో ఓటు హక్కు వినియోగించుకున్నా చిత్రం**

–హైదరాబాద్,మే 13 (వార్తాప్రభ) :

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- మైలవరం నియోజవర్గంలో 78 శాతం నమోదైన పోలింగ్
- ఊహించిన దానికంటే తక్కువ శాతం నమోదైన పోలింగ్
- 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్ల కంటే ఈసారి పోలైన ఓట్లు తక్కువే....










**మైలవరం,మే 13 (వార్తాప్రభ) :** నాలుగో దశ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మైలవరం నియోజక వర్గంలో పలుచోట్ల స్వల్ప ఉద్రికత్తలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు అధికారులు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించిన ప్పటికీ మొదట్లో అక్కడక్కడ ఈవీఎం లు మొరాయించడంతో 8.00 గంటల వరకు పోలింగ్ మందకొడిగానే సాగింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులుతీరి కన్పించారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్నచిన్న ఘటనలు మినహా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా మహిళలే అత్యధిక శాతం తమ ఓటు హక్కును వినియోగించుకునేందు కు ముందుకొచ్చారు.ఉదయం 7 గంటల కు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఆరు గంటలకు ముగిసింది.మైలవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 296 పోలింగ్ బూత్ లలో కలిపి మొత్తం 78 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికా రులు వెల్లడించారు.గతంతో పోల్చుకుంటే ఈసారి మైలవరం నియోజకవర్గంలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు అయినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి 2019 సార్వత్రిక ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గంలో పోలైన ఓట్లు 89.60 శాతం,అదే 2014 సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్లు 85.29 శాతం.ఉదయం 7 గంటలకే పోలింగ్ బూతులు వద్ద కు ఓటర్లు భారీగా తరలిరావడంతో 85 నుంచి 90 శాతం వరకు పోలింగ్ నమోదు అవుతుందని ఆయా పార్టీ శ్రేణులు అనుకున్నారు.తీరా చూస్తే 80శాతం కూడా నమోదు కాలేదు. మరోవైపు సమస్యాత్మకమైన ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహిం చేందుకు జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.

## ద్విచక్ర వాహన చోదకుడు దుర్మరణం



**కృత్తివెన్ను, మే 13 (వార్తాప్రభ) :** 216 జాతీయ రహదారిలో మునిపెడ గ్రామం వద్ద మిలేష్ కంపెనీ దగ్గరలో రోడ్డు చోటుచేసుకుంది ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వాహన చోదకుడు బంటుమిల్లి నుంచి కృత్తివెన్ను వైపు ప్రయాణిస్తుండగా కృత్తివెన్ను నుంచి బంటుమిల్లి వెళ్తున్నా గుర్తు తెలియని కారు బైక్ ను ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. అతివేగమే యాక్సిడెంట్ కు ప్రధాన కారణమని తెలుస్తుంది. తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తిని 108 లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించరు దురదృష్టవశాత్తు అతను చనిపోవడం జరిగిందని పోలీసు వారు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియ రావాల్సి ఉంది. 216 జాతీయ రహదారిలో ప్రధానంగా మునిపెడ మరియు పెందుర్రు గ్రామాల పరిధిలో యాక్సిడెంట్లు పరిపాటిగా మారడం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తుందని, స్థానిక గ్రామస్తులు వాపోతున్నారు. పోలీస్ శాఖ వారు యాక్సిడెంట్లు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని, ఇంకా మెరుగైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు సూచిస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు మైథిలీ హాస్పిటల్స్ "ప్రత్యేక సేవలు"

- సామాజిక భాధ్యత లో డాక్టర్ మైథిలీ విన్నూత్న ఆలోచన ...



**గూడూరు,మే 13 (వార్తాప్రభ) :** సామాజిక బాధ్యతలో నిత్యం బాధ్యతతో వ్యవహరిస్తూ తమ శక్తి మేరకు సేవలందించే గూడూరు మైథిలీ హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ మైథిలీ రమణ బాబు దంపతులు ప్రజాస్వామ్యం లో "ఓటు హక్కు" విలువను గౌరవించే దృక్పథం తో విన్నూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓట్లు వేస్తున్న ఓటర్లు అందరికీ మైథిలి హాస్పిటల్ వారు శుభాకంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలలో ఓట్లు వేసిన ఓటర్లకు మైథిలి హాస్పిటల్ వారు మూడు నెలలపాటు "ఓపి" మరియు ఒక సంవత్సరం పాటు "టెలి కన్సల్టెన్సీ" చూడబడునని ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ జీ. మైథిలీ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధం లాంటి ఓటును ఉపయోగించుకొని సరైన వ్యక్తిని ఎన్నుకో వడం ద్వారా మనము దేశానికి చాలా సేవ చేసిన వాళ్ళు అవుతామని అన్నారు.ఎవరికి అయినా ఓటు వేయొచ్చు అని అయితే మనము ఓటు హక్కును మాత్రం తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం వల్ల అనర్థులు, సమాజానికి చీడపురుగు లాంటి వారు ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారన్నారు. దానివల్ల మనందరం కష్టాలు ఎదుర్కోవా ల్సి వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు.విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయండి కచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకోండని డాక్టర్ మైథిలీ ఓటర్ల కు పిలుపునిచ్చారు.ఓటు హక్కును బాధ్యత తో సద్వినియోగం చేసుకునే వారికి తమ హాస్పిటల్ ద్వారా ప్రత్యేక సేవలు అందించడం తమ వంతు బాధ్యత గా భావిస్తున్నట్లు మైథిలీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.



**ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలం కందులూరు గ్రామం లోని పోలింగ్ స్టేషన్ 174 లో ఓటు వేసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 ఇంచార్జి బొట్లా రామారావు**

–టంగుటూరు,మే 13 (వార్తాప్రభ) :

# ఓటుహక్కు వినియోగించుకున్న సినీ ప్రముఖులు



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సాధారణ ప్రజలతోపాటు రాజకీయ, సినీ ప్రముఖులు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. జూబ్లీహిల్స్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటువేశారు. ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఫిలింనగర్‌లో ఓటువేశారు. ఇక, మంగళగిరిలో సతీమణితో కలిసి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఓటువేశారు. ప్రతిఒక్కరు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

**ఓటేసిన రాంచరణ్-ఉపాసన..**

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. సాధారణ ప్రజలతోపాటు సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్, ఉపాసన దంపతులు జూబ్లీహిల్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బూత్‌లో ఓటు వేశారు. అనంతరం రాంచరణ్–ఉపాసన సిరా గుర్తు చూపిస్తూ.. అందరూ ఓటు తమ హక్కు వినియోగించుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియో నెట్టింట వైరల్ అవుతున్నాయి.జూబ్లీహిల్స్‌లో మెగాస్టార్ చిరంజీవి దంపతులు, మహేశ్ బాబు, నరేశ్, రాజేంద్రప్రసాద్, సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు నందమూరి కల్యాణ్ రామ్, సందీప్ కిషన్, ఆదిసాయికుమార్, అనన్యనాగళ్ల, అల్లు శిరీష్, కిరణ్ అబ్బరవరం, మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణు, అక్కినేని నాగచైతన్యతోపాటు పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిసిందే.

**క్యూలైన్‌లో నిలబడి ఓటేసిన జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్**

హైదరాబాద్: రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ కొనసాగుతున్నది. సాయంత్రం 6 గంటలకు ఓటింగ్ సాగుతుంది. ఉదయం 6.30 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో హీరోలు జూనియర్ ఎన్టీఆర్ అల్లు అర్జున్ తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. తల్లి, సతీమణితో కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న జూనియర్ ఎన్టీఆర్.. అందరితో కలిసి క్యూలైన్‌లో నిల్చున్నారు. తన వంతు వచ్చినప్పుడు ఆయన ఓటు వేశారు. అదేవిధంగా ఉదయాన్నే ఫిలింనగర్‌లోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లో ఉన్న పోలింగ్ కేంద్రానికి వచ్చిన అల్లు అర్జున్.. అందరితోపాటు ఆయన తన వంతు కోసం క్యూలైన్‌లో వేచిఉండి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. తనకు ఏ పార్టీతో సంబంధం లేదని, సన్నిహితులైనవారికి మద్దతునిస్తానని చెప్పారు.ఇక మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు తన సతీమణితో కలిసి ఫిలింనగర్‌లోని ఓబుల్‌రెడ్డి పాఠశాలలో, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ మాదాపూర్‌లో ఓటేవేశారు.

**ఓటేసిన కోట శ్రీనివాసరావు, సందీప్ కిషన్, అనన్యనాగళ్ల**

రాష్ట్రవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. సాధారణ ప్రజలతోపాటు రాజకీయ, సినీ ప్రము–ఖులు పెద్ద సంఖ్యలో ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. హైదరాబాద్‌లో సినీ తారలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు జూబ్లీహిల్స్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్దాప్యం కారణంగా నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ కేర్ టేకర్ సాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చిన కోట శ్రీనివాసరావు ఓటేసి.. ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు. మరోవైపు నందమూరి కల్యాణ్ రామ్, సందీప్ కిషన్, ఆదిసాయికుమార్, అనన్యనాగళ్ల, అల్లు శిరీష్, కిరణ్ అబ్బరవరం, మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణు, అక్కినేని నాగచైతన్య తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.




**షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఓటు వేసిన రాజమౌళి దంపతులు**

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజమౌళి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుబాయ్ నుంచి వచ్చిన తన భార్య రమతో కలిసి నేరుగా హైదరాబాద్‌లోని షేక్‌పేట్ ఇంటర్నేషనల్ పాఠశాలలోని పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసినట్లు రాజమౌళి ట్వీట్ చేశారు. నా కర్తవ్యం పూర్తయింది. మీరు ఓటు వేశారా? అని ఆయన ప్రశ్నించారు. కాగా, ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక ఏపీలోని మొత్తం 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. అలాగే తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఓటింగ్ జరుగుతోంది.

## క్రికెట్‌లో టాప్-5 ఆధునిక పోకడలు




**విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :** క్రీడా మైదానంలో వచ్చిన ఆధునిక పోకడల వలన గత కొన్నేళ్లలో క్రికెట్ ఒక ముఖ్యమైన పరిణామాన్ని చూసింది. క్రీడలు, వినోదాల సమ్మేళనం నుండి మహిళల క్రికెట్ పెరుగుదల వరకు, ఐపిఎల్ క్రీడ ఒక సాంస్కృతిక శక్తి కేంద్రంగా మారింది. అదనంగా, పరిమ్యాచ్ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్ వంటి కార్యక్రమాలు, క్రికెట్ ఆటలకు కొత్త కోణాన్ని జోడించి, అభిమానుల అనుభవాన్ని మెరుగుపరిచాయి. క్రికెట్ వేడుక భారత్‌ను ఏకం చేస్తోంది. క్రికెట్ వేడుక– ఐపిఎల్ అనుభవాన్ని పెంపొందించడం, మహిళల క్రికెట్– సాధికారత, స్ఫూర్తిదాయకం, స్థిరమైన క్రికెట్ సాధన– మంచి భవిష్యత్తుకు భరోసా, ఎక్కువ డబ్బు, మరిన్ని అవకాశాలు– అభివృద్ధి, పెరుగుదల వంటి ఈ ఐదు అవకాశాలు క్రికెట్ భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. డైనమిక్ ఇంటర్‌ప్లే ద్వారా వినోదం, అందరినీ కలుపుకునిపోవడం, స్థిరత్వం, ఆర్థిక వృద్ధి ఆధునిక క్రికెట్ ప్రపంచంలో ముఖ్య అంశాలు. ఆకర్షణీయమైన ఐపీఎల్ నుండి మహిళల క్రికెట్, పర్యావరణం వరకు, మార్పు కోసం ఒక డైనమిక్ శక్తిగా అభివృద్ధి చెందుతుంది. పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ వంటి కార్యక్రమాలు అభిమానుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి.

## ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక దినం: చంద్రబాబు..

- ఏపీలో పోలింగ్ సరళి పట్ల చంద్రబాబు సంతోషం
- ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన టీడీపీ అధినేత
- ప్రజల సంకల్పం, ఉత్సాహం స్ఫూర్తిదాయకమని వెల్లడి
- రాత్రి వరకు పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోందంటూ ట్వీట్



**విజయవాడ, మే 13 (వార్తాప్రభ) :** ఏపీలో పోలింగ్ సరళి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఓటరు చైతన్యం వెల్లివిరిసిందని, ఉదయం 7 గంటల నుంచే పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ బూత్ లకు తరలి వచ్చి ఓట్లు వేయడంపై ధన్యవాదాలు తెలుపుతున్నానని వెల్లడించారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక దినం అని అభివర్ణించారు. ప్రజల సంకల్పం, వారి ఉత్సాహం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఉదయం 7 గంటలకు ఎంత పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ స్టేషన్ల వద్ద ఉన్నారో, పోలింగ్ ముగిసే సమయంలో కూడా అంతే ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు ఓటింగ్ పై ఇంత ఉత్సాహం ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం అని పేర్కొన్నారు. ప్రజల చైతన్యం చూస్తుంటే ఈ రాత్రి వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. అయితే, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా, ప్రతి బూత్ వద్ద విద్యుత్ సరఫరా సదుపాయం, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసే దిశగా ఈసీ చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు. గత ఎన్నికల్లో 80 శాతం పోలింగ్ జరిగిందని, ఈసారి ప్రజలు ఊపు చూస్తుంటే 85 శాతం పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోందని తెలిపారు.

# గుడివాడ నియోజక వర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు













**ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన పోలింగు.. పెద ఎరుకపాడులో నత్త నడకన ఈవిఎం మిషన్లు.. పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరిన ఓటర్లు.. ఎండ తీవ్రతకు ఇబ్బందులను ఎదుర్కొన్న ఓటర్లు.. సా॥ 6లోపు క్యూలైన్లలో ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించిన అధికారులు.. బేతవోలు (నిమ్మతోట) తదితర ప్రాంతాల్లో..**

**గుడివాడ,మే 13 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుండి సాయంత్రం వం–కు ఓటర్లు పోలింగ్ బూతల వద్ద పోటెత్తారు. నియోజకవర్గ వ్యాప్తంగా 75.40 శాతం పోలింగ్ నమోదు కాగా, ఎర్రటి ఎండను లెక్కచేయకుండా ఓటర్లు బారులు తీరారు. 2019 ఎన్నికల్లో 66 శాతం నమోదు కాగా.. ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం భారీగా పెరగడం విశేషం. పెద ఎరుకపాడు లోని పోలింగ్ బూత్‌లో ఆలస్యంగా నత్త నడక నడుస్తున్న ఈవీఎం మిషన్లు.. ఓటర్లు ఎండ తీవ్రతకు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ప్రలోభ పెడుతూ ఒత్తిడి చేసినట్లుగా తెలిసింది. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అధికారులు తగతు జాగ్రత్తలు తీసుకొని ఓటర్లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు గైకొని వికలాంగులకు ప్రత్యేక శ్రద్ధతో సిబ్బంది ద్వారా ఓటు వేయడానికి ఏర్పాట్లు చేశారు. గుడివాడ టౌన్ హైస్కూల్ లోని పోలింగ్ బూత్ లో క్యూలైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటున్న ప్రముఖ సినీ దర్శక, నిర్మాత వై.వి.ఎస్. చౌదరీ.. ఓటర్లు పోలింగ్ సమయం ముగిసే వరకు తమ ఓటు హక్కును వినియోగించ కున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 6గంటల లోపు పోలింగ్ కేంద్రం పరిధిలోని క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని అధికారులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు ప్రత్యేకంగా ఎన్నికల సరళిని పరిశీలించారు. ముఖ్యంగా బేతవోలు ప్రాంతంలోని ఇందిరా నగర్ కాలనీ, కార్మిక నగర్, నాగవరప్పాడు తదితరు ప్రాంతాలలో రాత్రి 7గ॥లు అయిన కొన్ని బూత్‌ల వద్ద ప్రజలు బారులు తీరి ఉన్నారు. అయితే ఎన్నికలు రాత్రి ఎంత సమయం అయిన ఓట్లు వేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చి ఓటర్లుకు స్లిప్‌లు అందజేశారు. మొత్తంగా నియోజక వర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**కుటుంబ సమేతంగా ఎన్నికల పోలింగ్ లో పాల్గొన్న కొడాలి నాని :**

కుటుంబ సమేతంగా ఎన్నికల పోలింగ్ లో ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ టౌన్ హై స్కూల్ ల్లోని 64వ పోలింగ్ బూత్ లో ఓటు వేసిన ఎమ్మెల్యే కొడాలి నాని, అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తమ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల పోలింగ్ లో మహిళమ్మ తల్లులు, వృద్ధులు, యువత పాల్గొని మంచి ప్రభుత్వానికి ఓటేస్తున్నారని భావిస్తున్నాను. సీఎం జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ భవిష్యత్తు.. పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పేదలందరూ అనుకుంటున్నారు. పేదవారికి ఇల్లు కట్టించిన.. మెరుగైన ఆరోగ్యాన్ని ఇచ్చిన సీఎం జగన్ ప్రభుత్వాన్ని ఆశీం–ర్వదించడానికి.. ఎండలో సైతం ఇంత పెద్ద ఎత్తున మహిళమ్మ తల్లులు పోలింగ్లో పాల్గొంటున్నారు.

**ఈరోజు ప్రజలు వేసే ఓటు గుడివాడ ప్రగతికి బాట : వెనిగండ్ల రాము**

స్థానిక రాజేంద్రనగర్ టౌన్ హైస్కూల్లోని 63వ నెంబర్ పోలింగ్ బూత్ లో మాతృమూర్తి శాంత కుమారితో కలిసి టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రజలందరూ మీ మనసు చెప్పే నిజాన్ని నమ్మండి బయట మాటలు దయచేసి వినవద్దు అని సూచించారు. గుడివాడను బాగు చేసుకోవడానికి నేను ముందుకు వచ్చాను, ఈక్రమంలో అభివృద్ధి ఎవరు చేస్తారో ప్రజలకు మంచి చేసే వ్యక్తి ఎవరు అని ఆలోచించుకొని ఓటు వేయండఇ పిలుపునిచ్చారు. కావున ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని గుడివాడ ప్రజలను కోరారు.

**దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం.. వడ్డాది గోవిందరావు :**

కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అంటూ గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డాది గోవిందరావు తన య–ువజన నాయకుడు వడ్డాది శివకృష్ణతో కలిసి సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అవినీతి పాలన పోయి దేశం గర్వపడేలా పేద ప్రజల ఆనందపడేలా రాహుల్ గాంధీ నాయకత్వం వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అత్యున్నత మెజారిటీతో గెలుస్తుందని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా తాను చేసిన పార్టీ ప్రచారాలు, పర్యటన ఎంతోమంది పేదలతో ముఖాముఖి అవడం జరిగిందని తద్వారా వారి ఇబ్బందులు తెలుసుకోవడం జరిగిందని ప్రజలందరిలో మోడీ మీద వ్యతిరేకత వచ్చిందని ముఖ్యంగా ముస్లింలు, క్రిస్టియన్లు అట్టడుగు కులాలవారు రాహుల్ గాంధీ రావాలని కోరుకుంటున్నారు.

**గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా సరాసరి పోలీంగ్ శాతం.. :**

సాధారణ ఎన్నికలు – 24 సందర్భంగా సోమవారం గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఆయా పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం (రాత్రి) 6 గంటల లోపు క్యూలీ ఉన్న వారికీ ఓటేసేందుకు అవకాశం కల్పించగా.. వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. సరాసరి మొత్తం పోలింగ్ శాతం : ఉదయం 9 గంటలకు 09 శాతం, 11 గంటలకు 21.03 శాతం, మధ్యాహ్నం 01 వం–కు 48.40 శాతం, 3 గంటలకు 58.60 శాతం, 4 గంటలకు 64.49 శాతం, 5 గంటలకు 73.50 శాతం, 6 గంటలకు 75.74 శాతం ఓటింగ్ నమోదైంది.

## ఘనంగా బద్దుల బాబురావు యాదవ్ జన్మదిన వేడుకలు







**హైదరాబాద్,మే 13 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. జన్మదిన వేడుక కేక్ కట్ చేసిన అనంతరం తమ ప్రియతమ నేత బద్దుల బాబు రావును శాలువలతో పెద్ద ఎత్తున యాదవ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాల మల్లేష్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి దొంతిబొయిన శ్రీనివాస్ యాదవ్, జాతీయ యువజన కోఆర్డినేటర్ గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ ఈశం మనీష్, యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మెండ పరమేశ్వర యాదవ్,రాష్ట్ర యువజన కార్యదర్శి మల్లేష్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఎం విజయ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన ఉపాధ్యక్షులు నాగపురి మహేష్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్ తదితరులు బద్దుల బాబురావు జన్మ దిన వేడుకలలో పాల్గొన్నారు.

# స్వల్ప ఉద్రిక్తుల మధ్య ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





**కంకిపాడు,మే 13 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు పలు గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తుల మధ్య సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి ఓటర్లు ఆయా గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఓటు వినియోగించుకోవడానికి ఉత్సాహంగా పోలింగ్ బూతులు వద్దకు చేరుకొని ఈ ఎండన సైతం లెక్కచేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు గ్రామాలలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కు వచ్చిన ఓటర్లు గంటల తరబడి ఎదు–రు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఉదయం ఎక్కువ శాతం నమోదు అయిన మధ్యాహ్నం నుంచి మందకొడిగా పోలింగ్ జరిగింది. కోలవెన్ను, గొల్లగూడెం, వేల్పూరు, ఉప్పలూరు గ్రామాలలో పోలింగ్ బూత్ వద్ద వైసిపి కార్యకర్తలకు టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాదాలు తోపులాటలు జరిగాయి. పోలీసులు వైసీపీ కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు చెల్లాచెదురు చేయడంతో ఉద్రిక్తలు ఏర్పడలేదు. కొన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా ఉండటం పోలీసులు పట్టినట్టుగా వ్యవహరించడంతో పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్లు దూరంలో ఉండాలని నిబంధనలు సరిగా పాటించకపోవడం, అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించే విధానానికి నిదర్శనంగా కనబడుతున్నాయి. కంకిపాడు మండలంలోని 20 గ్రామాల్లో సుమారు 54 వేల ఓటర్లకు 64 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసక 80% పోలింగ్ జరిగినట్లుగా అధికారులు వెల్లడించారు.

**గొడవరు లో దొంగ ఓట్లు వేయడంతో ఉద్రిక్తత..** మండలంలోని గోడవర్రు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొంగ ఓట్లు వేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రం వద్ద చేపట్టారు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న కంకిపాడు సీఐ, ఎస్ .ఐ పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఆందోళనదారులను చెల్లాచెదురు చేసే ప్రయత్నం చేశారు. వైసిపి నాయకులు మాకు న్యాయం జరిగే వరకూ వెళ్ళమంటూ భీష్మించు కూర్చున్నారు. పోలింగ్ కేంద్రంలోని వీడియోలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ మండల జెసిఎస్ చైర్మన్ రాచూరు చిరంజీవి, గ్రామ వైసిపి నాయకులు రాజా రమేష్ డిమాండ్ చేయడంతో పోలింగ్ కేంద్రంలో ఉన్న ఎన్నికల అధికారిని విషయం తెలియపరచి వీడియో ఫుటేజ్ ఆధారంగా కంప్లైంట్ నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలియపరచడంతో వైసిపి నాయకులు కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## తెనాలి, మాచర్ల, అనంతపురం లో జరిగిన సంఘటలను తీవ్రంగా పరిగణించిన ఈసీ...

- గృహనిర్బంధంతోపాటు కేసులు పెట్టాలని ఆదేశం
- పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని ఆదేశం
- సాయంత్రం 4 - 6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిక

**అమరావతి మే 13 (వార్తాప్రభ) :** నేడు రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారం ముఖేష్ కుమార్ మీనా తీవ్రంగా పరిగణించారు. తెనాలి, మాచర్ల, అనంతపురం లో జరిగిన సంఘటలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్బంధం చేయటంతో పాటు కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల, పోలీస్ యంత్రాంగాలను ఆదేశించారు. పుంగనూరులో జరిగిన సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. సాయంత్రం 4 – 6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.



**విజయవాడ, సత్యనారాయణ పురంలో ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ జర్నలిస్ట్, టెలికం బోర్డు మెంబర్ నిమ్మరాజు చలపతి రావు మరియు వారి కుటుంబ సభ్యులు**

–విజయవాడ,మే 13 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188